అరుణ



అరుణా పబ్లిషింగ్ హౌస్ తరపున-

1 వ ముద్రణ : 1989 జూలై

2 వ ముద్రణ : 1993 మార్చి

3 వ ముద్రణ : 1995 ఫిబ్రవరి

సర్వహక్కులు
సొలీశ్ ప్రమోదవి

రచనా కాలం : 1935

ధర : 20-00

ముద్రణ :

శ్రీ అరుణోదయ ప్రింటింగ్ ప్రెస్

సీతారామపురం, విజయవాడ-2. ఫోన్ : 431422

అరుణ

గాలి ఆడదు; కుర్చీ ఏ వేపు జరుపుకున్నా హాపిరాట్టం లేదు. చొళ్కా-లోంచి కుర్చీ కాన్వాస్ తడిసింది. గోడలు చెమరుస్తున్నట్టు తోస్తున్నాయి. చదువుకుందామంటే దీపం చుట్టూ పురుగులు, ఆదీగాక సినిమా చూసిం తరవాత, కళ్ళు నెప్పులు, ఇంక ఆసుభవాలు తగ్గించుకోమని మధ్య వయసు యిస్తున్న సిగ్నలా?

పుస్తకం తీశాను గాని, సినిమాలో, పైగల్ "దుఖకే" అని పాడుతో మధ్యలో వచ్చిన నవ్వులోని విషాదం (bitterness) మనసుని బాధిస్తోంది. "ఏక్ వ్వప్న కా దుఖకే!"

"మిస్టర్ సయ్యద్ లుక్డ్ ఎబ్రప్టలీ వైల్డ్ (Mr. Syed looked-abruptly wild) అని నేను చదువుతున్న పుస్తకంలోని వాక్యం నా వెనకనించి ఎవరో చదివారు. గుండె ఆగింది. ఆ కంఠం యెవరిది? రెండేళ్ళ మరుపుల కిందినించి ఎన్నో ప్రాణాల్ని పీల్చిన సంఘటనలు జ్ఞాపకం వొచ్చాయి. తల యెత్తబోయినాను, వెన్నక్కి- సంకోషంతో. నా చంపల్ని రెండు పెద్ద చేతులు పట్టుకుని తిరగనీ లేదు. గాజులు, అరవై రకరకాల గాజులు, పొడుగాటి వేళ్ళు. నా మొహాన విశ్వనాథ ఆయిల్ పరిమళాలు చిమ్ముతో మెలికలు జారిన కణతల మీది జుట్టు — గంటల గంటల మోస్తరు నవ్వు—సహారాలో వొంటెలమెళ్ళో గార్డెన్ ఆఫ్ అల్లా (Garden of Allah) సినిమాలో విన్న గంటల చప్పుడు జ్ఞాపకం

తెచ్చే నవ్వు—ఒక్కసారి విన్న తరవాత యింక జీవితంలో శాంతి సంపూర్ణంగా వశించిందని స్పష్టంగా తెలియచేసే నవ్వు—ఇంకెవరు?

"అరుణ."

పేరు చెప్పినా పొదలలేదు. మెల్లిగా నవ్వుతోంది. రక్తం ఆగింది. "అరుణేనా, లేక—" తలుపు గడియ వేసి రాత్రికి యిబ్బి భద్రం చేసుకుని ఒచ్చాను. ఎట్లా ఒస్తుంది. లోపలికి, పైకి! చచ్చిపోయి....అవును అరుణ అట్లానే యే రైలులోనో .... యే ఆలింగనంలోనో నాటకశాలలోనో .... చచ్చిపోతుందని నా నమ్మకం. చచ్చిపోయే చివరి నిమిషాన నా దగ్గిరికి కాక ఇంకెక్కడికి వెడుతుంది—కడపటి కలవకోసం? ఇంక కనపడదని తెలపడం కోసం?

ఆలిస్యం భరించలేను. భయ మెక్కువవుతోంది. నా జుట్టుని ఆమె వేళ్ళ నందుల్చించి ఒదిలించుకుంటో, గట్టిగా వెనక్కి తిరిగాను, అరుణే! నవ్వుతోంది. గంటలు-గంటలు—గోడల మధ్య యిటూ అటూ మోగుతున్నాయి. కాని, వెదిమల మీద కాని, కళ్ళల్లోగాని ఒక్కరవ్వ నవ్వ లేదు. ఆ శక్తి ఒక్క అరుణకే వుంది. అట్లా నవ్వే శక్తి.

వూదా శిల్క్ చీర, సినిమాస్టార్ జాకెట్, శాంబూలం.

"నవ్వేనా? మాట్లాడు."

నేను లేచి దగ్గిరికి వడిచినకొద్దీ దూరమయింది. మెల్లిగా గోడ దగ్గిరిగా వీడను కలుసుకుంది. నా కళ్ళు తిరిగాయి. పడబోయినాను.

"ఏమిటిది?"

గట్టిగా నవ్వు పట్టుకుంది.

మెడ, బుజాలు, చంపలు కాకుతున్నాను సంతోషంతో.

"ఎట్లా ఒచ్చావు? ఎంత భయపెట్టావు!"

"ఏం? రైళ్ళులేవా? మోటార్లులేవా?"

"అది కాదు. తలుపు గడియ వేశాను."

లోపలి వస్త్ర పెదిమలమీదికి పాకింది అప్పుడు. కాంబాలంతో యెర్రనైన పెదిమల లోపలి యెరుపు మీదికి. కాని కళ్ళు అగాధంగా లోపలికి తిరిగి—అరుణ కళ్ళు ఎవరి వంకా చూడవు సాధారణంగా, చూసిందా ఇంక ఆ కళ్ళ లోతేమిటో తెలుసుకున్నదాకా వదలకూడదని—ఇంక విముక్తిలేదు యువకులకి, జల గుండాను పడ్డట్టే—కొండశిలవ నోట్లో చిక్కినట్టే! పెద్దిరాళ్ళు ఆ చూపుల అంతం కనిపెట్టగలమనే ప్రతి వారికీ ఆశ! రాచకన్యవేవే ప్రశ్నకి జవాబు చెప్పగలమనే శరస్సులు వప్ప చెప్పే, మూర్ఖులు జ్ఞాపకం ఒస్తారు. ఇక్కడ పెడలు కాదు. హృదయాలు అంతే. కాని తలలు తెగడమే తక్కువ బాధ!

"తలుపు గడియ వేశావా? పిచ్చిముండా, యెట్లా బతుకుతావు ఇంత మతిమరుపుతో!"

"వేశాను."

"వేస్తే నే వెళ్లాఒస్తాను?" అరిచింది స్కూలు పిల్లవలె. వరండా దగ్గిరకి పోయి బండి వాచ్చి సామాను పైకి తెమ్మని కేక వేసింది.

"భోజనం అయినట్లుందే!" అన్నాను.

"అయిందే."

ఇన్నేళ్ళ స్నేహంలోను, నా పేర్లు అనేక పార్లు మార్చింది. పైగా యిప్పుడు "అరదాన్ని లాగు నంబోదించడం ప్రారంభించింది. వుత్త చెల చిత్తమేనా, లేక ఏమైనా ఆగాధమైన కారణం వుందా? ఆమెకి తెలీదు బహుశా.

"అయిందే....కాని, పిచ్చీ! యెట్లా బతుకుతావు యిట్లా ఒంటరిగా. నిన్ను చూసినప్పుడు పాపం, నీ బట్టలు వుతికి పెడుతో, పీకు కబుర్లు చెవుతో వుండిపోవాలనిపిస్తుంది. కాని—" ఊరుకుంది.

"కాని—"

"ఉండనీదుగా పాడు లోకం?"

"ఇంకా లోకాన్ని చూసి—"

"భయం కాదులే, పిచ్చివుండా!"

ఆలోచించాను. లోకమంటే ఆకర్షకులైన యువకులన్నమాట అని నిశ్చయించుకున్నాను.

"ఈసారి నీతో వుంటానమ్మా? పాపం! ఎన్నో రోజులు! !"

"ఎన్ని!"

"రెండేళ్ళు."

"రెండేళ్ళా!"

నాకూ తెలుసు ఆమెకీ తెలుసు, రెండేళ్ళంటే రెండు గంటలో, రెండు రోజులో! నాకు తెలుసునని ఆమెకి తెలుసు, కాని రెండేళ్ళు వుండాలనే కోర్కె అణిచ్చలేకాదు ఆమెలో! వుండవనే సందేహమూ ఉండక పోలేదు.

"ఈసారి చూడు వుండనేమో?"

అని నా చంపకి తన చంప ఆనించి "ఊ" అంది కంఠంలోంచి పెదవులు తెరవకుండా, గ్రేటా గార్బోవుల్లె. చప్పున నవ్వు వొదిలి నుంచుని.

"కలం, కాయితం కావాలోయి."

నవ్వటట్లా వొదలడం, అంత చప్పున నాకు ఇష్టంలేదు. కాని అరుణని బతిమాలడం. ఆకాశంలో యెగిరే చిలకని పిలిస్తే యెంత లాభం, అంతే. ఆమె స్వేచ్ఛగా వరాలు కురిపించాలి. ప్రార్థనలా, కన్నీళ్ళా వని చెయ్యవు. కాని కవని యిష్టమైనప్పుడు ప్రార్థనలకీ, కన్నీళ్ళకీ లొంగి పోయినాననే ఇల్యూజన్ (illusion) కల్పిస్తుంది. నేను సకపక నవ్వాను.

"ఏమిటి?" అంది కంటిమీది కనుబొమ్మని వక్కానికి లాగి.

"ఉండడానికి ప్రయత్నాలా?"

మాట్లాడకండా బుజాలు పట్టుకుని వూపింది.

ఇష్టంలేని ప్రసంగాల్ని కప్పించే అమె పద్ధతుల్లో అది వొకటి. మాసిన గుడ్డల బుట్టలోనూ, గ్రామఫోను పెట్టెలోనూ, వెతికాము. కలం కాయితాలకోసం "నేనే పుంచేనా" యిట్లా చీదరగా వుంచుతానా యిల్లు? అంతా నా అజ్ఞలో-నిజం చెప్పు భోజనం చేశావా యీ రాత్రి—"

"ఆ"

"ఏం వేసుకుని?"

నా మెడని వొంపి చూస్తోంది కళ్ళలోకి.

"నిజం చెప్పు. అబద్ధాలు చెప్పావా...."

పళ్ళు చూపించింది. మామూలు, ఆ బెదిరింపు మాకు, ఆ దాటా మీది అమావాస్య రాత్రి నించి.

"ఊ, నిజం చెప్పు మరి" ఎప్పుడూ అంతే, అబద్ధాలన్నీ తన 'మోనావలీ' లాగు మాట్లాడుతుంది అరుణ.

"లేదు. కాని కాఫీ—"

"పో దుర్మార్గుడా!" అని నన్ను తోసేసి కుర్చీలో కూచుని రాసుకుంటోంది. అరనిమిషంలో నన్ను మరిచిపోయి. అదే అరుణలో మనసుకి పెత్తనించేదీ, మనసుల మీద శీఘ్రమైన మాయేకప్పేదీ, ఆ గొప్ప ఘోర గుణమే. దేని మీద మనసు నిలిపితే అదే లోకం, తక్కిన లోకం బావురుమని వీడుస్తుంది.

నాతోనూ అంతే.

ఇదుగో వస్తానని-వొదలలేక వొదలలేక బండి యెక్కుతుంది. మళ్ళీ యే రెండేళ్ళకో దర్శనం—ఏ ఆరు నెలలకో ఉత్తరం.

పెళ్ళికాలే పెళ్ళి నుంచున్నాను చదవా అనుకోకపోయినా, అమె ఉత్తరంలో రాసిన యీ వాక్యం నా కళ్ళపడ్డది.

"దిగులుపడకమ్మా! విన్ను! కలుసుకోడానికి వీలులేకపోయింది. నాకు తెలుసు నీ బాధ! ఒస్తాను! తప్పకుండా ఒస్తాను, నీకు తృప్తి నిస్తాను."

ఇందాక నా చంపని జారిన జుట్టు ఇప్పుడు ముందున్న కాయితం మీద పడుతోంది. ఆ వుత్తరం మర్నాడు చదువుకునే నిర్భాగ్యుడికి ఆ విశ్వనాథ్ ఆయిల్ పరిమళం గుండెల్ని పీకుతుంది.

కలం ఆ వేళ్ళ మధ్య ఉండడమే ఆనందంలాగు గంతులేస్తోంది. ఎవరికో? ఎందుకో? అడిగితే చెబుతుందేమో! కాని అడగననేగా, నా మీద అంత యిష్టం. అంత విశ్వాసం!

ఎక్కణ్ణించి ఒచ్చిందో! ఎంత దూరంనించో, పాదాలమీదనన్నా దుమ్ములేదు. పాదాల మీద జీరాడే పట్టుచీరనించి, తలపైన విగనిగలాడే జుట్టు పాపిడి వరకు చూస్తో నుంచున్నాను. అప్పుడే గదిలో ఆలంకరించుకుని బైటికి ఒచ్చిన దానిమల్లే వుంది.

జీవితమంతా, ముళ్ళలోంచి, దుమ్ములోంచి, ద్వేషాలలోంచి, నిందల్లోంచి, అపనిందల్లోంచి అంత నిర్మలంగా నడిచి శుభ్రంగా, పవిత్రంగా ఉండగలిగే వారు అరుదు. తామరాకుమీది నీటిబొట్టు, ఆకునుంచి కిందికి జారే వెన్నెలరేఖ! నడిచిన చోటనల్లా హృదయాలమీద అడుగులు వెడుతో వెడుతుందంటే ఒక వింతా!

తీవ్రమైన వాంఛ నా కళ్ళకి పొరలు కప్పక పోవడంచేత, ఆమె అందాన్ని చాలా స్పష్టంగా చూడ గలుగుతున్నాను. ఈ మాయా ప్రపంచంలో ఇంకా చిక్కని మాయ ఈ ప్రేమ మాయ-స్త్రీ వాంఛ! ఆ మోహమే ముప్కు పట్టుకుని-"కాను వలచింది రంభ" చేస్తుంది.

కాంతంగా, బొమ్మనివలె చూస్తున్నాను—రాని కాంక్షే వుంటే, ఆమె నాదేనని తెలిసికూడా,-మా మొదటి స్నేహపు మొదటి రాత్రి జ్ఞాపకం

వొచ్చింది అర్ధ రాత్రి, బృహస్పతి కాంతి కింద డాబామీది ఆలింగనం ఒత్తుకునే మా నగ్న వక్షాలకీ—బృహస్పతి వెల వెల కాంతికీ, మా కామోద్రేకానికీ—యీ సృష్టి జీవనోద్యమానికీ, మధ్య యేమీ అడ్డంలేని ఆ రాత్రి.

కాని కాంక్షే వుంటే—ఎంత బాధ! ఆ వుత్తరం రాయడం ఎప్పుడు ముగుస్తుందా అని విసుకు: నిలవలేక ఆమె పెనకకి వెళ్ళి అనుకోవడం, ఎక్కడినించి వొచ్చింది అని జెలసీ, ఎప్పుడు వెళ్ళిపోతుందో అని భయం! ఇవేం లేవు ఇప్పుడు—కాని ఆ మొదటిరాత్రి—ఆమె నా కళ్ళలోకికాక, బృహస్పతినేవు చూడడం, ఆమె కనుపాపల్లో ఆ పవిత్ర కాంతి ప్రతిఫలించడం భరించలేక పోయినాను—ఆ రెండో పక్కన పట్టు బంపకానా ఆమె వీపుని తాకడం సహింపలేక, అన్ని వేపులా నేనే కావడానికి ప్రయత్నించాను. కాని ఆ మోహం లేకపోవడం బాధిస్తోంది నన్ను యీ రాత్రి. ఈమె ఈ రాత్రికి ముందు నేనెరక్కుండా, కొత్తగా, యింత చనువుతో, యింత అందంతోనూ వొచ్చి వుంటే, కొత్తగా నేను చూస్తే—ఎంత రసం, కాంతి, ఉత్సాహం, కలిగేది జీవితంలో—యీ ముడియలు యెంత గొప్పగా వెలిగేవి?" రూప్ నగరమే దిల్ ముసాఫిర్ పొధా ప్రేమ కరిలే."

వెళ్ళి గ్రామఫోన్ మీద కె. ఎ. డె. రికార్డు పెట్టాను.

అరుణ తలెత్తి నవ్వింది.

"దేని సహాయం తెప్పుకున్నావా?" అని మళ్ళీ రాసుకుంటోంది.

పాట ఆపరయింది. వైండ్ (Wind) చేస్తున్నాను.

"వొద్దు. ఇంకేమీ వొద్దు—" అని రాసుకుంటూనే—"అవును ప్రేమ పొధా కరిలే" అంటోంది.

"ఎన్ని పొధాలు?" అన్నాను.

పెదిమల మీది చిరునవ్వు నాకు జవాబు చెప్పింది.

"నువ్వు మాత్రం?" అంటూ లేచి వొచ్చి నా మెడ చుట్టూ చేతులు వేసి తల భుజం మీద పెట్టి—

"నాని యీ సౌధం—యే భూకంపం రానీ యిది కదలదు. తలుపులు గడియలు వేసుకోడు—"

"ఇది. ఇది పిచ్చిముండ—వుత్త ముసాఫిర్ బంగళా—" అని గట్టిగా నవ్వింది. చెవుల్లో స్వర్గ ద్వారాల గంటలు మ్రుల్లుమన్నాయి.

"దిల్ ముసాఫిర్—అంతే" అన్నాను.

"చూడు. ఈ వుత్తరం పోస్టులో పడాలి."

"ఇప్పుడా? అరమైలు—"

"నేనూ వొస్తాను."

రాదనీ తెలుసు, నేను వెళ్ళాలనీ తెలుసు.

"నువ్వెందుకులే!"

అవకముందే చెప్పులు తెచ్చి, కూచుని కాళ్ళకి పెట్టింది.

"అహాహావం?"

"ఏముంది? కొత్తది యేమియ్యను?"

జాలిగా నవ్వింది.

మెల్లిగా జాలిగా గంట మోగింది ఆకాశాన.

ఆ నవ్వుకోసం యేంచెయ్యకుండా వుండగలను—పూర్వపు మోహమంతా వల్లబడి గడ్డకడితే మాత్రమేం!

"నువ్వు వొచ్చిందాకా యీ కళ్ళని తెరిచే వుంచుతాను."

"మళ్ళీ వొచ్చేటప్పటికి వాకిలి గుమ్మం పెనక నించి గట్టిగా అదుముకుంది.

"చాలదా?"

ఇవంతా కొత్తగా మొదటిసారి కాకూడదా? కాని యెన్నోసా రైతేనేం? ఆమె రొమ్ముకి హత్తుకోడం! కృతజ్ఞత! ఎందరు తపస్సు చేస్తు న్నారో ఆ అదృష్టం కోసం. నే వెరిగిన వాళ్ళని లెక్క-పెట్టనా? మీరు యెక్కు-తున్న పెట్టుపెట్టుకీ ఒక్కరు చొప్పున!

"నిద్ర వొస్తోంది. పక్కలు వేసుకుందాం."

ఎన్ని బహువచనాలు! వీటిలో సూచన?

పాపం అలిసి పోయింది. పక్కవేసి పెట్టాలి. కాని నానించి వని కావలసి నప్పుడల్లా అలిసే వుంటుంది, అన్న దుర్భాగ్యమైన తలపు మనసులో వించి తోసేశాను.

"పుస్తకం యెవరికో చూశావా, పై పేరు?"

"ఈ-వాడెవరా అని కూడా అనుకున్నాను."

"అకస్మ, ఆ స్టూడెంటు, నేను సుమిత్రని చూడ్డానికి కాలేజీకి వెళ్ళి నప్పుడు, నాకు ఆమె గది చూపించాడు. చాలా వీరవాడుగా కనబడ్డాడు. ఋయట. డబ్బు లేదట. బయగా మాట్లాడాను. నేను చేసిన తప్పు అదీ. అనాటి నించి పుస్తకాలు కురిపిస్తున్నాడు."

"ఎందుకు?"

"ఏముంది? మొగాళ్ళకి మామూలేగా—" అని కంఠం మార్చి—

"పాపం—ఎట్లానూ బతకడు చాలా రోజులు, చదువు మానెయ్య మన్నాను. తల్లి పంటచేసి అంతవరకు చదువు చెప్పిస్తోందట కొడుకు పోషిస్తాడని గంపెడాశ!" కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

"నిన్ను చూస్తే జీవితానికి కొత్త పెలుగు కనపడ్డది"- అని రాస్తాడు. కాని ఏం లాభం?"

ఆమె పక్క తీసుకొచ్చి విప్పాను. ఆ పచ్చని దుప్పటిమీద యెర్రని కొత్త పట్టుదిండు. ఆ పువ్వుల మధ్య వి. కె. అని రంగుల దారంతో కుట్టిన అక్షరాలు.

"ఎంత బావుందో!" అన్నాను.

"రేపు పొద్దున్నే వెళ్ళేప్పుడు పీకిచ్చి పోతాను."

"రేపు పొద్దున్నా ! ఏదో చెండేళ్ళన్నావు ?"

"అవునులే-పూరికే అన్నాను."

"ఏది పూరికే?"

"రావే పడుకుందాం, నిద్రవొస్తోంది." అని పక్కమీద పడి నా మెడ మీద చెయ్యేసింది.

"నీకో? దిండు నాకిస్తే ?"

"ఇయ్యను నీకు. నువే చేస్తావు. ఎందుకు అంత నువె రాము కుంటావు? అయినా నీ కిచ్చి ఏం లాభం! రేపు సాయంత్రానికి ఆ దొడ్లో బావి దగ్గర వుంటుంది. ఏ ముష్టివాడో తీసికుపోయి అమ్ముకుంటాడు."

"ఇయ్యవా?"

"పాపం, ఇస్తాలేవే!" అంటూ నవ్వుతోంది — కలకల మన్నాయి గుళ్ళో గంటలు.

"ఎందుకు ?"

"ఈ దిండు! నేను షాపులోంచి వొచ్చేస్తో వుంటే, ఆ వూళ్ళో ఒకడు గుమ్మంలో అడ్డంగా నుంచున్నాడు. లావాటివాడు, బ్రష్షులాగు మీసాలూ వాడూ-గంటనించి నా బండి వెనక సైకిలు తొక్కుకుంటూ వొస్తున్నాడు. వస్తా చూసి చిరునవ్వు నవ్వితే, నేనూ నవ్వాను. అంతే, పెంబడ్డాడు. ఈ మొగాళ్ళ కుక్కలు...."

"....వీళ్ళ మొహం వెయ్యను. మువ్వకాములే పిచ్చిముండా...."

"వీటికి-కుక్కా, మొగవాడా? వీది కాసు నేను?"

"కుక్కే లేవే."

"సరేలే... వాడు...." అన్నాను. ఆ 'వాడు' అనే వాడి మీద మండి పోతోంది గుండె.

"వాడ్ది ఒక్క పెంపకాయ కొట్టాలనిపించింది."

"కొట్టావా లేదా?"

"విను వుందు. తరువాత నీ కోపం. షాపు గుమ్మానికి అర్ధంగా వుంచుని 'మరి ఆ వానిటీకేస్ (Vanity case) కావలేదేం?' అన్నాడు.

"పన్నెండు రూపాయలు చెపుతున్నాడు" అన్నాను, షాపువాడిపై అధికారేమో నసుకుని.

"రండి" అన్నాడు. షాపులోకి వెళ్ళా.

"ఈమె కేమి కావాలో ఇయ్యండి" అన్నాడు.

"ఆ Vanity case, ఈ దింతూ, హోల్డాల్ (Hold-all)ఒకటి, ఆ పెద్ద పర్సూ, మొహమలు బోడు, అన్నీ తీసుకున్నాను. వాచ్చేస్తో వుంటే, నా పెంట తనూ నడుస్తున్నాడు."

ఒకటే నవ్వుతోంది. గలగలా మోగాయి గుర్రం మెళ్ళో మువ్వలు.

గుమ్మం దగ్గిర షాపువాడు 'థిర్ సార్' అన్నాడు.

" 'ఉ, ఉ, ఉ, ఇదుగో' అంటూ పర్సు తెరుస్తున్నాడు. నేను జట్కా ఎక్కి సక్కసందులోకి తోలించి తొరగా రైలు దగ్గిరికి ఒస్తున్నాను. కాని పెధవ సైకిలు కపపడుతోంది సందు చివర. ఇంతలో చంద్రశేఖరం కనపడి నమస్కారం చేశాడు, మోటారు స్టీరింగు చక్రం ఒదిలి గట్లలోకి దూరడానికి సిద్ధమయింది కారు, బండిలోంచి మోటారులోకి దూకి పామాను లాక్కుని 'తొరగా వాయు వేగంతో పోవాలి' అని చెప్పే

లోపల ఆ లావువాడు ఒప్పి మోటారు కిటికీలోంచి పెకిలిగా నవ్వుతో చూస్తున్నాడు. మోటారులో లైటు ప్లేషన్‌కి ఒచ్చేశాను."

"వాడు ?"

"ఏమో? వీడైనాడో? మొగాళ్ళు-ఈ మొగాళ్ళే -పందులు. నువ్వు రావులే."

"ఆ వస్తువులన్నీ యేవీ ?"

"ఆ చెప్పలా, శకుంతల అడిగితే యిచ్చేశాను. Hold-all చంద్ర శేఖరం కారులో మరచిపోయాను. Vanity case బద్దలై పోయింది, ఈ దిండే మిగిలింది."

"వాడు—ఆ లావాటివాడు పాపం !"

ఎంతైనా మొగవాళ్ళు, మొగగుంపు మీద అభిమానం పోదు.

"కావలసిందే ఆడవాళ్ళని బాధించకుండా కొట్టి, ఇంక మాట్లాడించకు, విద్ర ఒస్తోంది. ఆ వదువు చాలు—లైటు తీసేద్దూ."

వాన కురిసి ఆలిసిన మేఘాల్లోంచి జాలిగా చూస్తోంది చందమామ మా వంక, మా పక్క దగ్గిరగా! నా చేపు పీపు తిప్పి కళ్లు మూసుకుని పడుకుంది. ఆమె మెడ మీదికి జారుతున్న ముడి, చీర కుచ్చెళ్ళలోంచి కనపడే పాదాల వేళ్ళూ, శరత్కాలపు వెన్నెలా, నా ఒంటని తనమూ, అన్నీ నా రక్తంలో పని చేస్తున్నాయి. ఆదుణ కాక యింకెవరన్నా కాకూడదా?

పదిహేనేళ్ళ కిందట నన్ను ప్రేమించింది. ఆ పది రోజులూ-కాదు ఆ మూడు రోజులే. కాని ఆప్పటైనా ప్రేమించిందా ? ఏమో మరి ప్రేమే అయితే పదిరోజుల్లో-నన్ను, చేతులు జాచి యేడుస్తోన్న నన్ను-పిల్లని మడిపించి చెరువుకి పెళ్ళే తల్లిలాగు నవ్వుస్తో వెళ్ళిపోతుందా? కాని పది రోజుల ప్రేమ అనేది వుండకూడదా? అజన్మాంతమూ అనే పురాణ

పవిత్రపదం పని చెయ్యడం మానవు కదా మనసుల్లో! నాకు కావలసినా అక్కర్లేకపోయినా నా కోసం కాచుకుని పడివుంటే అది ప్రేమా ? లేక పోతే....ప్రేమించిందా? పూరితే ఆదుకుందా తన అవసరానికి... ? ప్రేమ అంటే యేమిటి? ఏ అవసరమైతేనేం, శారీరకం, మానసికం, హృదయికం ఏమిటా భేదం? ఏ అవసరమైతేనేం? ఇంకొకర్ని కోరడమేగా ప్రేమ! ఉపయోగించుకోవడమేగా ప్రేమ!....మనసు కల్పించుకున్న—

"ప్రేమ పొడా కరిలే."

ఏది ప్రేమ? ఎవరిది ప్రేమ ? ఒక్కరాత్రి తృప్తిపడ్డ తరవాత, మగ్గే రక్త కణాలు వీర్యాన్ని సమకూర్చిందాకా, చచ్చిపోయేది ప్రేమా!! ఈ సమస్యతో కుసుకు పడుతోంది.

"పిచ్చి! పిచ్చి! విద్రే?"

"ఛ్ఛా"

"ఏమిటి ఆలోచిస్తున్నావు దగ్గిరిగా వుండక ? నీ నక్క యేదీ తెచ్చుకో."

"నా నక్కా?"

"ఆ—పికో నక్కకూడానా? ఇట్లా పడుకో."

"చెడు అలవాట్లు చెయ్యకు యీ దేహానికి"

"పోనీలే. కొంచెంసేపు యిట్లా కూచో.... మువ్వా....మువ్వా.... నా....ఏమిటోలే!" అని నా చేతిమీద వేళ్ళు వాయిస్తోంది, పక్కన కూచో పెట్టుకుని, ఆమె తల పెనక తలని ఆనించాను. ఆ పట్టు దిండు మీద విశ్వనాథ్ ఆయిల్ పరిమళాలు కదిలిస్తున్నాయి నా రక్తాన్ని, వెలవెలబోతో వాన కన్నీళ్ళతో చూస్తున్నాడు మా వంక కిటికీలోంచి చందమామ.

మెల్లిగా నవ్వుకుంటోంది, పెల్లకిలా పడుకుని ఆ తడి పెన్నెట్లో.

"ఏమిటి?"

"మనిద్దరం యిట్లా విడిగా పడుకున్నామంటే యీ అర్ధరాత్రి– యమునకు నమ్మకాడా? ఏం లేదని చిత్రగుప్తుడు సాక్ష్యం చెప్పినా నరే. లోకం మాట అటుంచి."

"మన పాత చిట్టా తిరగేసి చూస్తే—"

యమునకు ఆ చిత్రగుప్తుణ్ణి, పాపం, ఒక్క– కసురు కసురుతాడు, పిరేళలింగంగారు బావయ్యగార్ని కసిరినట్టు. "నీకు బుద్ధి లేదు. ఇట్లాంటి వాళ్ళు విడిగా పడుకుంటారా? నీకు మునలి చత్వారమా, లేక, లంచం తిన్నావా? అంటాడు."

"కాని నీ మొహం చూస్తే వాదెన్ని గుండెలతో—"

"ఆ రాత్రి మనం పదవలో— ఇట్లాంటి గుడ్డి వెన్నెట్లో—"

"ఆ చెక్క– మనిద్దరికీ సరిపోదు. వస్తం– ఒకరి పక్క–న ఒకరికి చోటులేదు. అందుకని...."

"ఇద్దరమూ ఒకవేపు చేరగానే, ఆ పడవ మునిలమ్మలాగు పూగు తుంది, నణగుతుంది."

"బ్రిడ్జి కిందినించి పోతూవుంటే పైన వాళ్ళు—"

"సిగ్గూ భయమూ వుండేవి కావు."

"ఈనాడు వున్నాయా?"

నా మొహం తన వేళ్ళతో మెల్లిగా తాకుతోంది.

అవును-మా మొదటి ఆకర్షణ.... అప్పుడు యెంత అందంగా కనిపించేది? ఆ బుజాలు చూసినా, రొమ్ము విశాలత్వం, ఆ కంఠం కింద మొదటి మెలిక చూసినా, రక్తం అణగక, చింపుకుని, ఎదురు తిరిగి,

వూపిర్ని ఆపేది. ఈనాడు ఆ అందం యామయింది? అట్లానే వుంది. ఇంకా స్థిమిత పడ్డది, కాని నా కళ్ళకి మాత్రం.... యేం జరిగింది? ఈనాడూ ఆమె వెనక ఆ లావాటివాళ్ళు.... ఆమె నడిచిన చోట్లనల్లా.... కాని నా పక్కన దిందుమీద మెరుస్తోన్న బొట్టుని పూరికే చూసి, ఉపమానాలు వెతుకుతాముగాని.... మునపటి మల్లే అట్లా వేళ్ళతో చిక్కు చేస్తో, మొహాని కట్టుకుంటో, గట్టిగా గుప్పెట్లలో పట్టి— మొహాన్ని దగ్గిరికి లాక్కోనుగదా— 'పెళ్ళిపోకా' నంటే, మొహం బొట్టులో దాచుకుని యాడవనుకదా! ఎందుకు? ఆభ్యంతరాలు లేక ఆమె చవక అయిందా? కాలేదు. ఎప్పుడో యిట్లా సుందర స్వప్నంవలె వాలి యెగిరి పోతుంది. ఆమె తరవాత నేను ప్రేమించిన వాళ్ళు— ఈమె అందం ముందు దీగ తుదుపుకి— ఈనాడు లిల్లీ యిట్లా పక్కన వుంటే- యిట్లా శాంతంగా వుండుకుంటానా? కాని లిల్లీ అందరి, బిట్టలు తీపేస్తేగాని కనపడదు— ఆమెని వుద్రేకింప చేస్తేనేగాని బైటపడదు. ఈమె ముందు యెందుకు ఆ లిల్లీ ?

కాని—మనసు—ఇదంతా మనసు కల్పిస్తున్న ఇంద్రజాలం— కారణాలు ఎవరికి తెలుసు? దేవుడికా, సైకో ఎనలిసిస్టులకా? ప్రేమ ఎట్లా వొచ్చింది? ఎట్లా పోయింది? శరీర సౌందర్యమా? గుణాలా? ఏమీ ఆకర్షిస్తాయి! ఇక్కడ సౌందర్యమూ, గుణాలూ, అన్నీ అట్లానే వున్నాయి. ఆకర్షణ మాయమయింది. నాకేనా? నా పంటి దుర్మార్గులకేనా? తక్కిన నా పతివ్రత సోదరులకి మనసు స్వాధీనంలో వుంటుందా? ఆ సందేహాలు చిన్నతనంలోనే పోయినాయి. ఈ సీతపరులు ఎన్ని కబుర్లు, అబద్ధాలు చెప్పి నన్ను మోసగించలేరు. అవును— ఆకర్షణ వాళ్ళకి లేదు. అసలు వుంటేగా పోవడానికి? వాటి లందలు- లద్దె పురుగులు, బక్కనక్కలు, రాకాసులు- సణుగుల దిబ్బలు.

అట్లాంటి భార్యలమీద ఏ ఆకర్షణాలేక- పైరొమాన్సులకి జడిసి యార్షక్కో కుళ్ళి, తను మనసుల్నీ, ప్రజల్నీ, సమాధాన పెట్టుకోడానికి— "శరీర సౌందర్యం వీసముంది? నాలుగు రోజుల్లో నశిస్తుంది. గుణం ప్రధానం!!" అని విమర్శించుకుంటో తిరుగుతారు. గుణం? వీమిటా గుణం? దెబ్బలకి జడిసి వొంట వొండే గుణం-గతిలేక, దిక్కులేక, ఇంటి దూలాన్ని పట్టుకుని వేళ్ళాడే విశ్వవగుణం, నగలు, చీరలు, మోసేగాడిద గుణం. ఇవీ మీళ్లు మురిసి బోర్లపడే గుణాలు! గుణాలు చూసి మోహించే టంతఅసహజ జీవులు ఆసలు వున్నారా ఈ లోకంలో!

వీమైపోయింది. మా ఇద్దరి మధ్యా ఆ విపరీత ఆకర్షణ! ఆ రోజుల్లో, చిన్నతనంలో— నాలుగేళ్ళ క్రితంనించి, ఆ మొదటి ముద్దు పెన్నెల రాత్రినించి, ఆమె కోసం తపస్సు చేశాను. బతిమాలాను. కోపగించాను, ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాను. రాత్రులకు రాత్రులు ఆవరాల బాధ పడలేక వంపుదామా, రేపే చేద్దామా అని ప్రయత్నించాను. ఆ స్కాఫింగ్ హార్ట్‌లెస్ స్మైర్ (Scoffing heartless smile) భరింపలేక, గుద్లు పీకేద్దామా, కళ్లు కాల్చేద్దామా అనిపించేది. అపృష్టవం తుల దగ్గర నుంచుని ప్రేమగా మాట్లాడుతోందని తోచి డైనమైట్‌తో ముక్కలుగా ఎగరకొట్టాలను కున్నాను మళ్ళీ ఆమె దయగల చిరునవ్వుని పొంది ఒకటే కలలు కన్నాను, మళ్ళీ నిరాశలు పడ్డాను. ఆమె చేతులు వస్తు కావిలించుకోడం, ఆమె కళ్ళు నా కళ్ళలోకి ప్రేమతో చూడడం— తలుపుకు తలుపుకు కునిలిపోయాను. ఆమెకి తెలుసు నా దాస్యం. పనులు చేయించుకుంది. ఇతరులకి చాకిరీ చేయించింది. తిప్పింది పెత్తివాళ్ళి చేసి, పీధి పీధులు, తన కొంగుకి కట్టుకుని. ఒక్క చల్లని చూపు, ఒక్క ముద్దు పేరు, ఒక్క కృతజ్ఞతా పలుకు, ఒక్క కరస్పర్శనం— ఇంతే బహుమానాలు నాకు దక్కినవి. అవి మరింత చిల్చాయి నన్ను. ఎంత

తోవేసుకున్నా ఆనాటి వెన్నెల రాత్రి ముద్దు మనుషుకు రాదు. వీడో మచ్చ చల్లినట్లు- వీడో రాక్షసి పూసినట్లు- కోపగించాను. మరిచిపోవాలని పూరిదైట, విర్జన గృహంలో దాక్కున్నాను. ప్రయత్నించాను, చదివాను, రాగాను, ఉత్తరాలు రాసింది- విప్పకండా పంపేశాను. కబుర్లు పంపింది- ఆ పేరు ఎత్త ఒద్దన్నాను- ఆశలు చూపింది- హేళనగా నవ్వింది- ఏ మెళ్ళకు మిటింది? కాని ఒక్క సాయంక్రం వొచ్చింది.

"రాహూ"

అప్పుడు నన్ను ఆ పేరుతో పిలిచేది.

"ఎందుకు వొచ్చావు."

"నిలువలేక."

"అదిక్కడ- పెళ్ళు- పెళ్ళిపో—" గట్టిగా అరుస్తున్నాను.

పెదిమలతో నా నోటిని ఆపింది.

"నీ కోసం."

"మరి యీ రాత్రి.... యీ రాత్రే...."

"ఎంత కఠినులబ్బా మొగవాళ్లు.... చూద్దాంలే."

"పిల్లేదు-ప్రమాణం చెయ్యి."

"ఈ కళ్ళు...."

ఎంత మృదు హృదయులు ఆడవాళ్ళు— ప్రేమించినప్పుడు! తరువాత మా తీవ్ర కఠినాకర్షణ, క్రూరమైన వాంఛలు, క్షమించవు, దయతలచవు కామం, ఒక్క నిమిషం ఒకర్ని ఒకరం నిదవలేని అనురాగం....

"నా మీద ప్రేమేనా నీకు?" అని అడిగాను ఓనాటి రాత్రి వీళ్ళ మీద.

"ఇంకా సందేహమా? ఎంత కష్టమబ్బా ఈ మొగాళ్ళని నమ్మించడం? ఇంకా ఏం చేస్తే నమ్ముతావు?"

అవును, ఇంకా ఏం చెయ్యాలి నన్ను నమ్మించడానికి? దేవత- రాక్షసి- కామరూపిణి- ఎవరు ఏ విధంగా మోహించగలరో, అంత శీఘ్రంగా, అంత రమ్యంగా, సంపూర్ణంగా, అంత వివిధాలుగా మోహించింది. ఏ ప్రేమించి, పురుషుడు అంతకన్న కోరగలడు? కావి, యీ పశువు, యీ పురుషుడు, దేవకని, కిన్నెరని, కోయిలని, తనకి వొంది, తన కాళ్ల కడిగి, తలంటి నోసి, తన మనసు మళ్ళితే మళ్ళి కాసు నమ్మిందాకా, వీడుస్తో కామకుని కూచోమంటాడు. దాన్నే పాతివ్రత్యమూ, ప్రేమా అంటాడు.

"మరి యిది వరకు-మొన్న రాత్రి వరకు-"

"ఎప్పుడూ ప్రేమించానోయి నిన్ను, లేకపోతే నిన్ను 'రాహూ' అని ఎందుకు పిలుస్తాను?"

సందర్భమేమో నాకు తెలీలేదు కాని—

"మరి, మరి....మొందుకు చూపలేదు-?"

"వాడు, ఆ పశువు, ఆ విశ్వనాథం వొప్పుకోలేదు."

విశ్వనాథం పశువా? పాపం వాడిలిపోయిన పువ్వు జ్ఞాపకం వొచ్చేది నాకు అతన్ని చూసినప్పుడల్లా-ఆ చిరునవ్వు తప్ప.

"మరి ప్రేమిస్తే...."

"నీ కర్థం కాదులే, పూరుకో."

"మరి అతన్ని ప్రేమించావా, లేదా? ఆ విశ్వనాథాన్ని."

"ఏం ప్రేమలే?"

"ప్రేమించకపోతే...."

"అబ్బా! ప్రేమ, ప్రేమ! ప్రేమించాలెద్దూ, పోసే ఎందుకీ గోల! నీ చేతుల్లో పడున్నాను యిప్పుడు, చాలదూ....ఈ దినాలు, ఈ నిమి

పాలు-పూర్వం నేనేమైతేనేం? ఇకముందు ఏం కాతోతేనేం? ఇది చాలదూ? ఏ, యీ మొగాళ్ళు!" చప్పున లేచింది వస్త్రం దులుపుకుని.

"ఏం చేశాను?"

"ఏం చేశాను అని అడుగుతున్నాడు. ఏం చేశావా? సుందరమైన కీర్తనలో....ఏం తాళం, రాగం? అని అడుగుకున్నావు? అనుభవించడం చేతగాక! 'ఇదివరకు ఏమైనావు! ఇక ఏమౌతావు?' ఎందుకవన్నీ! పెన్నెల్లో కూచుని 'చంద్రుడు ఆత్మబిస్తాడే-నిన్ను ఉదయించలేడే' అని యేడ్చే నిన్నా గ్యుట్టీ నిన్ను చూశానుగాని! స్త్రీ వాళ్ళో ఎన్నాళ్ళు కాపరముంటుంది? చంద్రు డెంత సేపు పెలుగుకాడు? పెలిగితే....నిద్రపోతావు. అట్లానే విలిస్తే యీ సౌందర్యం భరించగలవా-నాయనా!"

ఎంత వేదాంతం బోధించింది ఆ కొంచెం మాట్లో. జన్మమంతా కృతజ్ఞురాలి! కాని నా అరుణ....ఆవాడు నా చేతుల్లో, అంత కోర్కెతో నా నోటి మీద....వొప్పుకోను. నాది, అరుణ నాది....అంది హృదయం. నాడు మా ఆకర్షణ అంతా దుమ్ము అయిన తరువాత కూడా ఆ ఓడుపూ, ఆ ఓయ్యారం, ఆ కృతజ్ఞతా, ముద్దు పేర్లు. ఎక్కడో, యెవరి చేతుల్లోనో, యెవరి కళ్ళల్లోనో, యెవరికో అని తలుచుకుంటో నా కళ్ళకెదుటే అందాన్ని కూడా యితరులకి దక్కడం సహించక బాధ పడుతున్నాను.

ఈ రాత్రి మళ్ళీ అరుణవంక చూశాను. షోల్డర్ బ్లేడ్స్ (Shoulder blades) ఒంపు, బొట్టూ పీపూ కలుసుకునే చోటి సునుపు, ఆ చేతివేళ్ళ కిందినించి ఆ పిరుదుల తీసుకానే కర్వులు నా నరాల్ని లాగు తున్నాయి: నా ఆర్టిస్టు భావాలు బాధిస్తున్నాయి. ఛిల్లీ యీ చర్మపు మృదు త్వంతో పాడైన అందం కవపర్చగలదా? కాని లిల్లీ నాది, నా స్వంతం. యీ అరుణ? అపురూపంగా దొర్లో నిమ్మ చెట్టునీడ రెండు నిమిషాలు వాలే ఆడివి పిట్ట! నిద్ర పడుతోంది గావును....

"పిచ్చి వాడిలా!"

.....

నా వేపు తిరిగి నా రొమ్ము మీద మొహం పెట్టి గోముగా లేపుతోంది.

"ఊ" అంటో ఆమె మీద చెయ్యేసి పడుకున్నాను. నాకు మళ్లీ ఆమెకి గతం కలలు వొచ్చి దయ కలిగింది కావును!

"కళ్ళు తెరు, నా వంక చూడు,"

ఎందుకు వొచ్చింది? నాలో ఏం కావాలి? మళ్ళీ జీవితం ఆమెని గాయం చేసిందా? లేక ప్రణయ మార్గంలో సోపానమా నేను ఆ రాత్రికి!

"ఒక సంగతి చెప్పడం మరిచి పోయినాను. నీతో."

కళ్ళు తెరిచాను. లేచి కూచుని దిండు నానుకుని నా చెంపల్ని పట్టుకు వూయిస్తోంది. ప్రేమా, ఆదరణా అంత చక్కగా చూపుతుంది అరుణ. నాకు నిద్రపోవాలని వుంది. కాని జన్మలో ఎన్నిసార్లు యిట్లా, యింత నాజూకుగా, వేళ్ళని చెంపల మీద వెయ్యకలవాడు ఎంతవున్నాడు? ఈ అరుణనే ప్రేమించ గలిగితే! జీవితమే అంత-సునకి రాసి లేని అదృష్టం వొళ్ళో పడితేనేం గాక, అనుభవించగలమా!

"నీమిటి?"

నా కళ్ళని వెదిమలతో తెరుస్తోంది. ఆమె వేళ్ళు చెన్నెముకని చక్కిలిగింతలు పెడుతున్నాయి. ఇంత రసికురాలు గనకనే, ఆమెనింత చిదువప్పి పొందిన పురుష విద్వాగ్ధ్య లందరూ ఊర్వశి దర్శనం పొంది సోగొట్టుకున్నట్టు, అన్ని సుఖాలూ వొదులుకుని, ఆమెకోసం వెతుక్కుంటో తిరుగుతారు. తక్కినవారు ఖాదీలలో దాచుకున్న పీనిగ భార్యలు పతివ్రతలు కదా, అని సంతోషిస్తూ, అరుణవంటి స్త్రీలని తట్టుకుంటో సుఖపడతారు.

"చూడు, రాత్రి నాకోసం యెవరన్నా వొస్తారేమో?"

"ఈ రాత్రి ! ఎందుకు వొస్తారు?"

"నీకు మతి మందగిస్తోంది. ఎందుకు రాకూడదూ? నీకోసం ఎవరన్నా రాకూడదూ? మనుష్యుల్ని చూడ్డానికి రారూ యెవరూ?"

"అర్ధరాత్రి యీ కొత్తపూర్లో నీ కోసం—"

"ఏమో రాకూడదా? వొస్తే—తలుపు కొట్టినా, పిలిచినా, మాట్లాడకు."

"ఏమీ?"

"నిద్ర ఆక్కర్లేదూ మనకి? ఎవరో వొకరు వచ్చి లేపుతో వుంటే నీకు తల నెప్పి రాదూ?"

"ఎట్లానూ లేపిం తరవాత—"

"మాట్లాడక నిద్రపో. నిద్ర లేకపోతే తలనెప్పి వస్తుంది. ఇట్లా పడుకో. అని నా ముఖాన్ని తనకి ఒత్తుకుని మాట్లాడనీకండా చేసింది. చందనపు వాసనల్లో మైమరిచాను. కాని మనసు పూర్తిగా నిద్రపోలేదు. ఇట్లానే ఆ రాత్రి హోటలు గదిలో—చంపక పూలతో అలంకరించాము. ఆ పచ్చని కొయ్యమంచమంతా. అర్ధరాత్రి మెలకువ వచ్చి లేవబోతే, నన్నూ కదలనీక, మాట్లాడనీక అట్లానే ఆ మృదుప్రదేశాల మధ్య నా మొహాన్ని అదుముకుంది. కాని అనాడు కూడా మనసు నిద్రపోలేదు. ఎన్నాళ్ళు ఎన్నేళ్ళు తపించాము ఆ రాత్రి కోసం? అంత లేదని ఎన్ని కోపాలు! అందితే-ఎన్ని కలలు! కాని ఆ రాత్రి అంత సుందరమైన అనుభవమూ—చివరికి యింతేనా? ఇంతేం చెయ్యనూ తరువాత— ఈ అంత మంతా నా చేతుల్లోనే వుంది. కాని ఆప్పుడు నిరుపయోగం....ఇంకకన్న యే వుపయోగమూ లేదా? చివరికి అంత రసికత్వమూ, నేర్పూ, శరీర సౌందర్యం, చిరునవ్వులూ, నేత్రాల్లోంచి అల్లరి చూపులూ అన్నీ చివరికి

యిట్లా యీ అలసటలో అంతమా? అన్నేళ్ళు కోరిన ఆమె చేతుల మధ్య నించి కొంచెం తప్పుకుని దూరంగా పడుకోవాలనిపించింది. ఆమెకి కష్టం కలుగుతుందా? ఈ సఫలమైన ఆనందం కన్న, ఆ తీరని వేదన యెక్కువ వాంఛనీయమేమో! ఏ సుఖదుఃఖాలనే అలలమీద యీ ప్రపంచం పూగుతోందో, ఆ సుఖ దుఃఖ భేదం....నిజంగా ఆ భేదం వుందా! ఆనందం దొరకగానే, ఎన్నేళ్ళో పడ్డ బాధంతా వదవట్టే తోస్తుంది. కాని ఆ ఆనందం యిట్లా వేళ్ళలోని బారి—యింకే ముంది బాధ కాక అనిపిస్తుంది. ఆ రాత్రి—ఆ అపూర్వపు రాత్రి—ఆమె తెల్లారి వెళ్ళిపోతుందే, తక్కువ రాత్రివంతారుదా సాధుర్యంతో నించగల శక్తి యీ వరాలకి లేకపోయిందే అని దుఃఖించడంతో గడిచింది.

"వెళ్ళొద్దు. సువ్వి నాపించి వెళ్ళొద్దు" అని ఆ రాత్రి ఆమె బుజాన్ని గట్టిగా పట్టుకున్నాను. కాని వేళ్ళలో ఆ అగ్ని వల్లారిందని ఆమెకి మాత్రం తెలీటంలేదా? కొంచెం వేసటికింద, గడ్డంకింద, పిరుదల మీద, వొళ్ళంతా కాటన చోటనల్లా ముల్లుమనిపించిన నా వేళ్ళు!

"ఒళ్ళు—పడుకో."

"నిజమా?"

"మరి బండిని రమ్మన్నావే! టెలిగ్రాం యిచ్చావే!"

"ఆ సమస్యలన్నీ నీ కెందుకు—పడుకో."

"మరి ఎప్పుడూ-నా దగ్గిరే—"

"ఎప్పుడూ మనలివాళ్ళమై కళ్ళు కాళ్ళు లేవప్పుడు కూడా నీ దగ్గిరే!"

ఈ కాపమూ, వీ కాపమూ, కలలూ లేకంగా తమ కామశేషాన్ని ఆనుభవించేందుకు సాధనం వీలో వాకదాన్ని భార్యగా అట్టిపెట్టుకుని

కాంతంగా, నిద్రపోయే వాళ్ళ జ్ఞానులేమో! అనుకుంటో నిద్రపోయినాను యీ రాత్రి.

ఎవరో తలుపు కొడుతున్నారు నిజంగానే? "ఎవరది" అని అరిచాను.

అరుణ నా నోరు మూసింది.

"మాట్లాడకు—ఏం చెప్పాను?"

తలుపు కొడుతున్నారు.

అరుణ నా పక్కన బోర్లపడుకుని నవ్వుతోంది.

కింద వాడెవడో పిలుస్తున్నాడు.

జుట్టులోంచి పరిమళాలు, కంఠంలోంచి నవ్వులు, పొడుగాటి వేళ్ళు నిప్పు కణికలవలె నా నోటిమీద. ఆమె మెడ వెనక వెన్నెట్లో మెరిసే మంచి ముక్కాల్ని జుట్టులోంచి చిక్కుతీస్తో వారి కేకల్ని నిర్లక్ష్యం చెయ్యాలని ప్రయత్నిస్తున్నాను.

పొరుగువాళ్ళు లేచి ప్రశ్నిస్తున్నారు.

"వెళ్ళి చూస్తాను."

"వీల్లేదు."

లేవకుండా దగ్గిరగా పట్టుకుంది. ఏం చెయ్యగలను? మొగవాణ్ణి! అబలణ్ణి! ఆమె చేతిని, నా చంప కానించుకుని వేళ్ళ లెక్కపెడుతున్నాను. ఒచ్చినవాడు మొండి శిఖండి "ఇదేం అన్యాయం తలుపు తెరవ"రని అందర్నీ ప్రశ్నలడుగుతున్నాడు. విశ్రమించి మళ్ళీ నా పాత తలుపుమీద ధీకర సమరం ప్రారంభించాడు.

"తలుపు బద్దలవుతుందేమో?"

(3)

"బద్దలు కాసీ."

"ఏం లాభం? ఎట్లానూ లోపలికి వస్తాడు—అప్పుడు?"

మాట్లాడకండా నా వేపు తిరిగి,

"ఆ రాత్రి—వాడ బంగారాలో, భూమి బద్దలైనా, దేవత లెగిసి ఒచ్చినా నన్ను విడవవన్నావు, జ్ఞాపకం వుందా?" అని నోటితో, కస్తూరి పరిమళాలు చల్లే నోటితో, ఆ చిన్న పళ్ళవరసతో నా నోరు మూసింది.

వేను అన్నీ మరిచి పూరుకున్నాను.

కాశ్మీరపు కుంకుమ తోటలమీద వాయుస్పర్శ ఆమె దాహంవుల ఆలింగనం — మోహం వుండసీ నాకు, లేకపోసీ.

"నా మర్యాద! తెల్లారి బొరుగువారి ప్రశ్నలు" అని దూరంగా విస్పర్ (Whisper) చేస్తోంది మనసు. బుట్టు, చేతులు నున్నని బరువు చంపమీద, హిమాలయ శిఖరాలు, గోదావరీ సైకత స్థలాలు, సందన వన పుష్ప పరిమళాలు. బృందావనంలో వెన్నెల రాత్రులు — అన్నీ యెన్నో, కలల్లోనో, నిజంగానో....ఒక్క తెలీదు.

తెల్లవారి దాసీది తలుపుకొడితే మెలుకువ ఒచ్చింది. మూసుకున్న కళ్ళతోనే, కిందికి వెళ్ళి గడియ తీసి, పైకి ఒచ్చి పడుకున్నాను. ఎర్రని ఉదయ కాంతితో తామరపువ్వు మధ్య నసిడిబొమ్మవలె చెక్కు చెదరక నిద్రలో, యేపాప మెరుగని చిన్న పిల్లవలె చిరునవ్వులు నవ్వే అరుణ నా పక్కన. కాని అరుణకన్న సన్నిహితంగా నిద్రాదేవి కావిలించు కుంది.

ఎందుకు తెరిచాను కళ్ళని? కాని కారణం కనపడదు. కారణం వుంది, కాని వుందని ఎట్లా తెలుస్తుంది? నల్లనివాడు, బిల్లేరుపూల కళ్ళ వాడు, తెల్లని సూటువాడు, యిండ్లో కూడా హాట్ పెట్టుకుని పెనక దాగిన

వాడు నుంచుని చూస్తున్నాడు, కిటికీలోంచి నూ యిద్దరివంకా — చులికి పడ్డాను.

"ఎవరు?"

మాట్లాడడు, గుడ్లురిమి చూస్తాడు.

కోపం వచ్చింది వాకు.

"ఏమిటది? ఎందుకు పైకి వొచ్చావు?"

అరుణ మెల్లిగా కళ్ళు విప్పింది. ఆ వుదయాన ఆవ్వుడే పక్క మీద నించి లక్ష్మీ సముద్రం లోంచి లేచి వొచ్చినట్లు, అంత శుభ్రంగా ఏమీ చెదరకుండా కనపడ్డది. కొందరు వరం పొంది వుదకారు— ఏ అవస్థ లోనైనా బట్టలు వుండీ, బట్టలు లేకా, నవ్వులో, యేడుపులో, మురికిలో, షోకులో, కోపంలో, మోహంలో యెప్పుడూ ఆకర్షకంగా ఉండేందుకు. అద్దం దగ్గిరికి పెళ్ళి—తెలుసునసుకుంటా—చూడకండానే వొచ్చినవాడెవడో— అకసు తనకి కనపడేటట్లు అద్దం తిప్పి, కళ్ళుమూసి, నాలిక బైట పెట్టి వెక్కిరించింది. కల కంటున్నానా యింకా?

"కాఫీ అయిందా?" అని అడిగింది నన్ను.

రాత్రి తలుపు కొట్టినవాడు—నిద్రలేని ఎర్రబిల్లేడు కళ్ళు — వాడే వీడు నాలుగు అరుగులు వడిచి తలుపు తోసుకుని లోపలికి వొచ్చి అరుణ చెయ్యి పట్టుకుని లాక్కుని పోతున్నాడు. అరుణ మెడ తిప్పి నా వంక చూసి నవ్వింది.

"చూడు. అతను....వుండు, వీస్తు!"

వీస్తు! వీడి పుట్టు పేరా? పరిచోయింది.

"వీరె సరిగా కట్టుకోని కొత్తవాళ్ళ మేడమీదికి వస్తే పిచ్చి తండ్రికి యిష్టం వుండదు. కింద కూచో, మొహం కడుక్కుని వొస్తాను."

అని కిందికి తీసుకుపోయింది, ఆ తెల్ల సూటుని. చక చకా నా గది అంతా వర్చుకోంది. నేను వెనక వంపు దగ్గిర్నించి తిరిగి వొచ్చేటప్పటికి. టీ సగం తయారయింది అప్పుడే.

"పెళ్ళాడా?"

"కింద కూచున్నాడు. గుడ్లగూబ, వీస్టు."

"ఆదేఓటి?"

"ఆదేదోలే, మిక్సెడ్ క్రీచర్ (Mixed creature)"

"అది టీ తాగుతుందా, ఆ మిక్సెడ్ క్రీచర్? లేక వీదన్నా కాఫీ, గంజీ మిక్చర్ తాగుతుందా?"

"మాగ్, సల్ఫ్, ఆండ్ క్వినైన్ మిక్చర్ (Mag-Salph & Quinine mixture) తాగుతుంది.

ఆరుణ కొన్నాళ్ళు నర్సు పని చేసిందట.

కాని రెండు కప్పుల 'టీ' కిందికి తీసుకుపోయింది.

వాడెవడో, వీడెంటో, అరుణవి అడిగి లాభంలేదు. కాసి,

ఇంక కొంచెం వ్యవధి దొరికిందికదా అని నేను ఆన్సర్ పేపరు కట్టలుతీసి, మార్కులు చాలా పిసినారిగా వేసుకున్నాను: నా కొమ్ము తరుగుతున్నట్టు. ఆరగంటలో కింద గోల. కేకలు. పరిగెత్తాను. దూకాను. వీస్టు ఆరుస్తోంది. అరుణ అలమారు మీద చెయ్యేసి నుంచుని, తనను కావట్టు చిరునవ్వుతో చూస్తోంది—నన్ను చూసి నాకంతా తెలిసినట్టే—

"చూడు తనతో నట-నేనిస్పటికి—ప్రయాణం కావాలిట. ఇంక దూరం ఒచ్చి నాకేమీ 'రెస్టు' అక్కర్లేదూ? ఆదీగాక...."

ఎంతకాలం గడిచినా, ఒకసారి గొప్పగా ప్రేమించిన స్త్రీ యింకో మోహాధీనంలో చూడగానే కెలసీ తలెత్తక మానదు.

"అదిగాక అమీరుద్దీనుని కూడా రమ్మంటిని, ఆయన యామను కుంటారు. పాపం, నేను లేకపోతే?"

అమీరుద్దీనెవడు? పీడెవడు? వాళ్ళందరూ యిక్కడికి యెందుకు ఒస్తారు? రమ్మనడానికి, ఆమెకీ యిట్లా అనడానికీ వీడికీ ఏం అధికారం వుంది? ఈ ప్రశ్నల నన్నిటినీ లోపలికి నెట్టి.

"ఎందుకండి! ఇష్టపడని ఆమెని బలవంతం చేస్తారు?" అన్నాను. వేదాంతమూ, నాగరికతా, అహింసాతత్వం మనని ఆ గతికి తెచ్చాయి. మరి వాడు—అంత ఆశ్చర్యకరమైన, అన్యాయమైన విషయం యెన్నడూ వినినట్టు యెర్రని కళ్ళు పెద్దవిచేసి, బుసలు కొట్టుకుంటో — ఇంగ్లీషులో—"ఇష్టంలేదూ—నా మీద...." అని—

చూడండి యీ వికృతం అన్నట్టు చుట్టూ చూశాడు.

"ఇష్టం లేదూ? ఆ మాట అనమనండి."

నేను తిరిగి అరుణ వంక చూపేటప్పటికి పిక్చర్ (Picture) మారింది. ఆ ఇండిఫిరెన్స్ (indifference) అంతా పోయి, ఆమె కళ్ళ వెంబడి నీరు చంపల మీద నించి భుజంమీద పడుతున్నాయి. పోతన్నగారి వరస్వతి కన్నీళ్ళు వేరే డెస్టినేషన్ చూసుకున్నాయి గాని, యీ నాటి స్త్రీల కన్నీళ్ళు పమిట మీదపడి, జాకెట్టులో యింకిపోతాయి. చిందడం నేను చూడలేదు. వింత వింత కన్నీళ్ళ 'డెస్టినీలు' వున్న 'భారతి' ఆట్టమీద భారతులు యేడిస్తే చెప్పలేను. చిందవేమో, ఆ భారతులకు రెవికలు చిరెలూ తీసేశాను. ఎన్ని తీసినా ఆ 'భా' మాత్రం తియ్యరు కదా!

"లేకపోతే, మొన్నరాత్రి—" అనేబోతోంది వాళ్ల తెలీక వీడ్డ.

అరుణ ముఖం మారింది. కళ్ళు నిప్పులు కక్కుతున్నాయి. పిళ్ళలో నిప్పులు పెలగడం చూశాను నేనప్పుడు!

"ఏమిటి? మతి పోయిందా నీకు, వైల్ బీస్ట్ (Vile Beast)!" అంత పెద్ద బీస్టు నిలువునా ఒణికింది, హీనస్వరం పడ్డది.

"నేను పోను, నేను పోలేను, కొమ్మనకండి. వెళ్ళి నేనేం కాను?"

"మరి గోల చెయ్యకు. పిచ్చి వాన్నకి గోల అంటే పడదు." అని ఒచ్చి పన్నాముకుని, నా చెయ్యితీసి తన వడుం చుట్టూ పెట్టుకుంది. బీస్టు నాలిక తెరిచి నెమ్మదిగా పడుకుంది.

అరుణ తలమీద దువ్వడం ఒక్కటే మిగిలింది.

వావ చెలిసింది కదా అని పైకిపోయి పేపర్ల కట్టలో తల దూర్చాను. తొమ్మిది దాటింది. భోజనం హోటల్నించి ఒచ్చింది. అన్నం తనకి మిగలదని. కోపంతో, వరవమ్మ గిన్నెల్ని యిటూ అటూ విసిరి కొడుతోంది. అరుణ ఒచ్చింది, తలలో కొత్త చమేలీ పువ్వులతో నవ్వు.

"బీస్టు ఇక్కడే తింటుందా ? అప్పుడేనా ఇంకేమన్నా తింటుందా?"

"తింటుంది."

"మరి స్నానం యిట్లాంటివి అవసరం లేదా?"

"ఏమో మాటలు రావు."

"అరుపులు తప్ప."

"కాంటీ!"

"భోజనం దగ్గిర అంతా స్నేహం రాజ్యం చేసింది. కయ్యాలు, వువ్వులు, కామం కళ్ళు కవ్వని విమిషాల 'బీస్టు' చాలా చమత్కారి. ఎన్టర్ టెయినర్ (entertainer) పుట్టుగరీక్కా పారెస్టు ఆసినర్.

వన్య మృగమన్న మాట. ఇంగ్లండ్ రిటర్న్డ్ (England returned). ఆ దేశంలో స్త్రీల సంగతీ, అమెరికా నీగ్రోల కథలూ చెప్పి నవ్వించింది. వాళ్ళ పాటలు పాడి నాట్యం కూడా చేస్తుందిట ఆ డాన్సింగ్ బేర్.

నవ్వుతో ఇంటికి వెళ్ళాను.

మధ్యాహ్నం ఒంటిగంటకి యింటికి ఒచ్చేప్పటికి అప్పుడే మూడో రంగం మీద తెర యెత్తారు. మేడ మీద కొత్త కంఠాలూ, గోలా వినపడుతోంది. ఒక మహమ్మదీయుడు, పెద్ద షేర్వాణీ, వల్లని గడ్డం, చక్కని మెరిసే ఛాయా, సన్నని ఒళ్లూ, కుర్చీలో కూచుని ఇంకో కుర్చీ మీద కాళ్ళు పైకి పెట్టి, చుట్ట చుట్టుకొని కూచున్న వాడు కాస్తా నన్ను చూసి మెల్లిగా పడగ విప్పి లేచి, కోరలు కనపరుస్తో, రెండు చేతులా జోడించాడు.

"మాస్టరు సాబ్!"

అరుణసీ, వీస్టపీ చూపిస్తో, దీనత్వంతో, కోపంతో, జాలిగా, అధికారంతో అన్ని రసాలూ ఒలికేట్టు సుమేర్పింగువలె హిందీలో లెక్చర్ కొడుతున్నాడు నిరర్గళంగా. నేను యింగ్లీషు పాళుపతంతో ఆ ప్రవాహాన్ని ఆపి కుశల ప్రశ్నలు ప్రారంభించాను. నాకు హిందీ మాట్లాడడం ఎంత చాతవునో, ఆయనకి యింగ్లీషు అంతమాత్రమే తెలుసు. ఈయన పరుషా, ట్రంకా తెచ్చుకున్నాడు. ఆయన నైజాములో యింజనీరట. "ఈ వీస్టు యెవరు? వీ యింట్లో యేం చేస్తోంది? ఇట్లాంటి వీస్టుని ఎందుకు చేరవిచ్చావు? అంటాడు. వాడు నా పెట్ వీస్టు అయినట్టు. ఈ అన్యాయం విచారించరా మీరు, మీ పవిత్రపు మరానా యింట్లో యెందుకు వున్నాడు? వీడికేం హక్కు వుంది? వెళ్ళ కొట్టండి ఇంకా చూస్తారేం? అంటాడు నన్ను. ఆయన పేరు అమీరుద్దీను. అది అసలు పేరా ముద్దుపేరా అనుకుంటో వుండగానే, ఇంతసేపూ పాపం 'పిచ్చిముండ'కి ఎంత కష్ట

మొచ్చిందా, (తనకేం సంబంధం లేనట్టు) యెట్లా తప్పించనా అన్నట్టు జాలిగా చూస్తున్న అరుణ.

"నాగన్ మీరు కొంచరపడకండి. నేను రేపు నిజామాబాదు ఒస్తున్నానుగా, మీరు సాయంత్రం ట్రైల్లో పెళ్ళండి," అంటోంది.

నేను పక్క గదిలోకి వెళ్ళి టీ చేయడానికి స్టవ్ వెలిగిస్తున్నాను. అరుణ లోపలికి వచ్చి ఈ బుజంమీద తల ఆనించి యేడ్చింది.

"ఏమిటీ కష్టం నాకు? లోకం-ఈ వెధవ లందరూ-వన్నెట్లా యేడిపిస్తున్నారో!" అంటో.

పాపం-అరుణ ఆధైర్యపడిపోయింది. ఒక చెయ్యి స్టవ్ మంట! అడ్డంపెట్టి రెండో చేత్తో ఆమె వీపు తడుతున్నాను' కొత్త పసుపుపచ్చ చీనా సిల్కు చీర మీద.

"ఈ బాధలన్నీ నువ్వే తెచ్చి పెట్టుకున్నావు కద!" అని ఆమెనికి గుండెలేదు: గుండెరాదు. అందాన్ని హర్ట్ చెయ్యలేను. ఆ సంగతి అందానికీ తెలుసు. అందుకనే అందాలు నన్నిట్లా ఆటలు పట్టిస్తాయి. అదిగాక, అంత నిస్సహాయంగా, నన్ను నమ్మి కన్సొలేషన్ (consolation) కోసం నా దరిచేరిన పిల్లని, పూర్వం ఒకప్పుడు నన్ను అంతగా ప్రేమించిన పిల్లని ఎట్లా నిందించను? జీవితంలో ఏమీ శక్తి లేకుండా ఇంత నలిగిపోయే పిల్లని-ఎంత దుర్మార్గులు యీ పురుషులు!

టీ, బిస్కట్లూ వాళ్ళ ముందు పెట్టి రెండు గుక్కలు తాగాను. వాళ్ళ చూపులతో ఆ కప్పులలో టీ నల నల మంటోంది. ఇంకేం తుపాను మళ్ళీ ప్రారంభమౌతుందోవని కోటు వేసుకున్నాను.

"వెళ్ళొద్దు, అప్పుడే!" అంది చెయ్యి పట్టుకుని, సరిగా వేడవల్లి ల్లాగు. వేడవల్లి, అంత చిన్న పిల్లా, నన్ను మీటింగులో ఒక్కమాటతో,

రెండు చిన్న వేళ్లతో, ఒక పక్క చూపుతో నన్నాపడం తలుచుకుంటో నుంచున్నాను.

"అరుణా, మనం సికింద్రాబాద్‌లో గార్డెన్సు దగ్గిర విన్న బాండు ప్లేటు కొన్నాను. నువ్వు విని తీరాలి—" అంటున్నాడు గర్డమ్మ.

ఆలస్యమైతే హెడ్మాస్టరు పెట్టే ప్లేటు జ్ఞాపకం వొచ్చి కదిలాను, చక్కని చేతులు గున్మానికి ఆడ్డంగా చాచి "పెళ్ళడానికి వీల్లేదు. ఎట్లా వెడతావు?" అంది అరుణ చిరునవ్వుతో. ఆ గదినీ వాళ్ళ మొహాల్నీ వెన్నెల అందాలతో కప్పుతో. బైట నించి ఎండ ఆమెపై చేతుల మీద పడి మెరుస్తోంది.

"పెళ్ళికపోతే, ఉద్యోగం పోతుంది, పోతే, వీళ్ళిద్దరూ పీధిలో పోట్లాడుకోవలసి వొస్తుంది, ఇల్లుండదు" అంటో బుగ్గ మీద కొట్టి: ఆమె చేతినెత్తి నా బుజంమీద ఆనించుకుని, ముద్దు పెట్టుకుని పరిగెత్తి ఓల్డ్ హార్స్ (old horse) మీద దూకాను.

పుండ గలుగుదును. నా మీద అధికార్లు నోట్ చేసుకున్న రిపోర్టుల్లో ఇది వొకటి. కాని ఆమె కన్నీళ్ళు, వాళ్ళ తగాదాలు, ఆమె అసహాయత్వం, నా నిస్సహాయత్వం భరించలేను.

పాయింత్రం వొచ్చేటప్పటికి, లోకంతో పాటు నా యిల్లూ చల్ల బడ్డది. చీట్లాడుతున్నాడు ముగ్గురూ—ఆ చింత చెట్టుకింద కుర్చీ లేసు కుని. నా గ్రామఫోను మోగుతోంది. నా సిగరెట్ టిన్ను టోసినోరేసుకుని నన్ను చూసి యేడ్చింది. అరుణ నా వంక చూడనే లేదు. ఆమీరుద్దీన్ వెంటనే లేచి, పక్క కుర్చీలోకూచోపెట్టాడు నన్ను.

"రండి, రండి" అని నాకు కూడా ముక్కలు పంచబోతున్నాడు. చేతులోంచి 'హాండ్' కిందపారేసి. మర్యాదలో మహమ్మదీయుల్ని మించిన వాళ్ళు లేరు. తలుచుకుంటే ఆమర్యాదలో కూడా!

'యావిమల్ ఇన్స్టింక్ట్స్' ఎంత 'రిఫైన్' కావాలో అంత రిఫైన్ అనాయి వాళ్ళలో. ఎంత 'రూడ్'గా వుంటాయో చూడాలన్నా వాళ్ళలోనే చూడాలి. కాని ఆ ఇన్స్టింక్ట్సని (రిఫైన్ అర్ రూడ్) మించిన వాళ్ళు స్వల్పం వాళ్ళలో.

మర్యాదలోనే కాదు, అనుభవంలో కూడా. అనుభవించడం—పంచేంద్రియాలతో—ఒక పర్పస్‌లాగు, డ్యూటీ లాగు చూసుకుంటారు.

గొప్ప ఆధ్యాత్మికానుభవాల్ని అందుకున్న సూఫీ వేదాంతులూ, కవులూ కారా, ఆ ఈశ్వరుణ్ణి తమ ఆనందానుభవానికి ఆభరణంగా చేసుకున్నారా! అనిపిస్తుంది.

"పిచ్చిగాడికి పేక యిష్టంలేదు." అంది అరుణ.

"ఏం?" అంది టీస్ట.

"నాకు జ్వరమూ, దారూ, తయాట్రైటిక్ మిక్‌శ్చర్ జ్ఞాపకం వొస్తాయి" అని ముక్కులు పట్టుకున్నాను.

"ఆయినా టీ కాగంది యింకో పని చెయ్యడు" అని తప్పించాలని చూసింది పాపం అరుణ. నాకు పేకాట యెంత యిష్టందో తెలుసు ఆమెకి.

"నాది 'డమ్మీ హాండ్' నేను స్టా పెలిగిస్తాను." అన్నారు పాయజు.

"ఐనా సాయింత్రం తప్ప కథలు రాసుకోడానికి వ్యవధిలేదు, పిచ్చి తండ్రికి."

"కథలు రాస్తారా మీరు మాస్టర్ సాబ్? ఈసారి వస్తు కథలో చిత్రించి తీరాలి మీరు, నన్నూ అరుణనీ, నా సంగతంతా రాత్రి చెపుతాగా!"

ఎందుకు అరుణ నన్ను ఓదిలించుకోవాలని చూస్తోంది?

లిల్లీ వొచ్చింది.

ఇందుకా పాపం, నా కోసమా, ఈ ప్రయత్నమంతా, అరుణా! ఇంతే కద లోకంలో? స్వార్థ రహితంగా మనుష్యులు కొందరు వుండగల రని నమ్మడం ఎంత కష్టం?

చప్పున అరుణ లేచి లిల్లీ ని కావిలించుకుంది. లిల్లీ కళ్ళు నా మీద కన్ను అరుణ పసుపు చీనాసిల్కు చీరెమీద వున్నాయి. బిల్లమీద పుస్తకాలు పడేసి, "టీ ఏదీ?" అంది.

"కాస్తున్నాడు."

"ఎవరు?"

"నా గన్"

"నా గన్???"

నా గన్ బైటికి వొచ్చాడు. నల్ల గడ్డమూ అతనూ. లిల్లీ ని చూడటంతోటే,

"హల్లో! సో గ్లాడ్." అంటో వొచ్చి షేకండు యిచ్చి యెగాదిగా చూస్తున్నాడు.

"ఏమిటి?" అన్నట్లు నా వంక చూసింది లిల్లీ.

"నా గన్ అంతేలే. ఆయనకి కొత్తలేదు." అంది అరుణ.

"సామాన్లు లోపల పెట్టించారా? టీ సిద్ధమవుతోంది. ఒక్క నిమిషం. ఈ లోపల విశ్రాంతి తీసుకోండి" అని లిల్లీ తో అంటో లోపలికి పరిగెత్తాడు నాగన్.

"సామాన్లేమిటి?"

"సుబ్బా పిళ్ళమల్లేనే బైలు దిగి వొచ్చావనుకుంటున్నావ ఆయన."

నాగన్ యింతలో బైటికి పరుగెత్తుకు వొచ్చి, "ముక్కలు కొంచె ఆడి పెట్టరాదీ. పెయ్యి సలాములు" అంటూ లిల్లీ చేతిని పూయిం పోయినాడు.

లిల్లీ ఆశ్చర్యంతో నా వంక చూసింది. "మానెరబెస్ రాస్కెల్ కరుకు తురక" అని, "యింకా వాణ్ణి యింట్లో వుంచారా, యిం యిట్లాంటి ఉపద్రవాలు సంభవిస్తాయి, మీ యిష్టం" అన్నట్టు నా వం చూశాడు వీస్టు.

ఆట అయేటప్పటికి టీ కప్పులు వొచ్చాయి. ఆరుణ సిగరెట్ పె గించింది. ఒక సిగరెట్ తన స్వంతది (చార్‌మినార్) తీసి లిల్లీ వో పెట్టారు ఆమీరుద్దీన్. లిల్లీ ఆసహ్యించుకుంది. సిగరెట్‌నా, తననా అ ఆలోచిస్తున్నాడు గాపును అతను.

"స్నానం చేద్దుగాని రా" అని లిల్లీ చెయ్యి పట్టుకుని నవ్వో మేడమీదికి పరిగెత్తి తలుపు వేశాను.

అర్ధం ముందుకి పెళ్ళింది లిల్లీ. లోకం ఎంత తల్లకిందులై న మనుషులు మామూలు అలవాట్లు మానరు.

"ఎందుకు సళ్ళు ముడి యిట్లా వేశావు?" అంటూ పిప్పులన్నీ లాగేశాను.

"మార్చబోతోవుంటేనే తొందర! నీ కిష్టమైనట్టు ఆ వదులుము వేసుకు పోతోవుంటే పెక్కిరించారు బిళ్ళ! మీకేం మొగవాళ్ళు!"

"మార్చకు వదిలెయ్యి, పెళ్ళప్పుడు మర్యాదగా కట్టుకుం గానిలే."

కిందినించి సాయేబు పెద్ద నవ్వు గోడల్ని కదలిస్తోంది.

"యావాళ...."

"ఏం?"

"ఏమిటో, నేను పెడకాను."

"ఏమిటి లిల్లీ! ఏమన్నా జరిగిందా?"

"వాళ్ళెవరు?" అంది కంఠం ఒణుకుతో.

"ఎవరో అరుణ యెరిగిన వాళ్ళు."

"ఎందుకు వాళ్ళు?"

"వెళ్ళిపోతారుటే. మనకెందుకు?"

షెమ్మీతో భయపడుతో నుంచుని వుంది లిల్లీ!

"ఎవరో ఒస్తున్నారు" అని చప్పిన చీర నందుకుంది.

"వాళ్ళని మరిచిపో" అని కళ్ళనించి వాళ్ళని తుడిచేశాను.

"ఇంకెవరన్నా ఆ గదిలో దాక్కున్నారేమో" అని దెయ్యంతో మాస్తోంది చుట్టూ: షెమ్మీ వదలక. కూచోపెట్టి కబుర్లు చెప్పాను పాతాల పగిది మాట్లాడాను. నవుదాయించాను. చీరని బుజాల చుట్టూ కప్పి నవ్వించి మరపించాను. ఒళ్ళంతా పౌడరు వేశాను. షెమ్మీ వదలదు.

"ఎప్పుడు వెళ్ళిపోతారు?"

"నాకేం తెలుసు!

"రేపు."

ఆడవాళ్ళ దగ్గిర ఆనెట్టే ఈజీ వర్డ్సు పాలిసీ. కాని ఏం చేసినా షెమ్మీ వదలదు. కిందికి ఒచ్చేటప్పటికి చీకటయింది.

"అయిదా?" అన్నాడు దీక్షు.

నాకు ఒళ్ళు మండింది. మాట్లాడలేదు.

"పాఠం, జాగ్రఫీ పాఠం, చెప్పడం అయిందా అని అడుగుతున్నాడాయన!" అంది తెలివిగల అరుణ.

లిల్లీ కూచుంది.

"రాత్రికి ఫీస్ట్" అని చప్పట్లు కొట్టింది అరుణ.

"అప్పుడే అర్ధర్లు వెళ్ళాయి." అన్నాడు బీస్టు.

"తమరు తప్పకుండా మా ఆహ్వానాన్ని అంగీకరించాలి" గొప్ప మర్యాదగా చేతులు జాచి హిందీలో అన్నాడు నాగన్ లిల్లీని.

"ఏమిటి?"

"విన్ను రాత్రి భోజనానికి వుండిపొమ్మంటున్నాడు."

"వీల్లేదు వెళ్ళాలి, అజ్జ" అంది లిల్లి.

అమీరుద్దీన్ నా వంక చూశాడు.

ఈ భాషాంతరీకరణం ఒకటి నా మెడను చుట్టుకుంది.

"ఎవరు?" అన్నాడు నాగన్, చంపేట్టు చూస్తో.

"భర్త"

"ఎక్కడ వున్నాడు?" అంటో బీస్టు వృధాగా షర్టు చేతుల్ని మోచేతుల మీదికి లాగింది.

"ఆమెని రోజుకి రెండు గంటలు మాత్రం ట్యూషన్ కోసం ఇక్కడకి రానిస్తాడు భర్త! మా పిచ్చిబాబుని చూస్తే భర్తలకి అమితమైన విశ్వాసం" అంది అరుణ.

"అవును. ఆయన ముఖంలోనే తెలుస్తోంది ఆ గొప్పతనం" అన్నాడు నాగన్.

వప్పుకుంటున్నాడా ఆ గడ్డంలో!

"పిచ్చిముండకో సాటివస్తారా, వాటి మొగవాళ్లు!" అంది ఆమె హిందీలో.

అరుణ సహాయ నిరాకరణోద్యమంలో పని చేసింది. జైలుకు మాత్రం వెళ్ళలేదు. తెలివిగా తప్పించుకుంది అంటారు కిట్టనివాళ్ళు. అంతే గాక యింటోంచి తప్పించుకుని, స్వేచ్ఛగా తిరగడానికి మంచి వంక దొరికింది అంటుంది పాడు లోకం! కాని, అవంతా స్వేచ్ఛా సమరమేకదా, స్వేచ్ఛని వాంఛించినవని తప్పుపట్టడ మెందుకు అని ఆశ్చర్యపడతాను నేను. ఐనా హృదయం దేశభక్తితో నిండిం తరువాత వేరు అనురాగాలకి స్థలమెక్కడ వుంటుంది? పూజ్యులైన వాళ్ళను యిర్షాపల్ల తూలనాడు కోవడంగాని! వీపో పాటోలా, వీది షికార్లూ అంటారు. వయసు మళ్లిన పూజ్యుల విషయం కూడా, ఇంక అరుణని లక్ష్యం చేస్తారా, దుర్మార్గులు!

లిల్లీతో రహస్య సంభాషణ ప్రారంభించాడు. వీస్టు. ఆ చర్మాల రంగు వీకత్వమేనా, లేక అపుసు—లిల్లీ వింత మృగంగా మారుతుంది. అదే ఆమెలో ముఖ్యమైన ఆకర్షణ! రక్తం పీలుస్తుందా, ఆ కళ్ళలోంచి విష్ణు చినుకులు మీద రాలతాయా? ఆ పరాల బాధతో, మెలికలతో వేళ్ళ తీవ్రమైన పట్టులో ప్రాణం పోతుందా అనిపిస్తుంది. ఒక్కొక్క స్త్రీ రతి దేవినించి ఒక్కొక్క వరం పొంది పుడుతుంది. కాని అరుణ మాత్రం పది వరాలు తెచ్చుకుంది.

ఏదో నమ్మి భర్త పంపిస్తున్నాడని చెప్పినో బుద్ధిలేక ఆ ఆమాయకురాల్ని తిప్పలు పెడతాడేమిటి? వీస్టు! ! అని కోపమొచ్చింది నాకు. అరుణ వ్యవహారాలు అరుణవి. కానీ పాపం పిచ్చి లిల్లీ బాధ్యత నాది. భర్త చేసుంటాడు తెలిస్తే?

లిల్లీని లెమ్మని తీసికెళ్ళాను యింటి దాకా. రోడ్డుమీద ఎవరూ లేనప్పుడు లిల్లీ నా వక్షానికి తిరిగి—

"వాళ్ళని పంపెయ్యండి" అరిచింది ప్రతిసారీ. లిల్లీ నా ప్రక్కన నడవదు. తను ముందు పోతుంది. నేను వెనకాల మీమీ సంబంధం లేనట్టు నడవాలి. ఆమెకి యే అపాయమూ కలగకుండా చూస్తూ! మరి ప్రేమికి బద్ధుడ్ని! ఏమీ విష్ణుమూర్తి భక్తికి కట్టుబడతాడు కదా! భక్తులకి దాసుడుకదా. ప్రేమకీ భక్తికీ అట్టే దూరంలేదు భక్తిని తప్పించుకోలేక ఆయన చేసిన పీచక్వాని కన్నానా!

లిల్లీ వెనక రాత్రి రోడ్డుమీద నడవడం చాలా సరదా నాకు. ప్రతి ఎలక్ట్రిక్ దీపం కిందా వెలుతురు ఆమె జుట్టులో మెరుగుపూలు కల్పించడం, ఆమె నడక వొయ్యారం, ఆమె సీడ పెద్దదీ చిన్నదీకావడం, ఆమె బాకెట్‌కింద ఆ విటారు పీపు మీద బుజాల వెనుకలు కదలడం, ఆ సాయంత్రపు అనుభవాలు జ్ఞాపకాలు రావడం, వొంటరిది అడది నడస్తోందని ఆమె వంక దొంగ చూపులూ, వెనక చూపులూ, ఆళల చూపులూ చూసేవాళ్ళని నాకు సంబంధం లేనట్టు చూడ్డం. నా రహస్య అదృష్టానికి వాళ్ళకి దక్కని దానికి సంతోషించడం—ఇన్నీ.

తిరిగి యింటికి వొచ్చి రోడ్డు మీద ఆగాను. ఇల్లంతా చీకటి. కట్టంలేదు. లోపలికి వెళ్ళాలని బుద్ధి పెయ్యలేదు. పగలంతా నిద్రపోయిన భూతాలు రాత్రి కాగానే లేచి తిరుగుతున్నట్టున్నాయి. మొదటి వింత ఆ పాడుబడ్డ పెద్ద యింట్లో దెయ్యాలున్నాయని నా వహ్మకం కూడానూ.

ఇంట్లో దీపంలేదు. వరండాలోంచి చీకట్లో తడుముకుంటో గదిలోపల మెట్లవగ్గరికి వెళ్ళానో లేదో ఆరుణ తటాలున యెదురుగా వొచ్చి వన్ను కావిలించుకుంది. నా రొమ్ముకి యెదుటుగా ఆమె గట్టిదావ

ఆవేశంతో లేచి పడుతోంది. నాకు ప్రభుత్వంవారు పర్మిషను యిస్తే ఈ కథమాని తక్కిన పేటీలన్నీ ఆమె వజన్ని గురించి నింపేద్దును.

ఎందుకు? ఈమె భేదానికి కారణం యేమిటి? - మెల్లిగా చప్పుడు కాకుండా పీడుస్తోంది. స్నానం చేసింది గావును. ఇంకా చెమ్మ నా ముగ్గులకి తగులుతోంది. నా మంచి గంధం నుబ్బు పరిమళాలు - కొత్తగా పుతికిన చీరని చల్లని చాకిరేవు తావులు. వాళ్ళిద్దరూ ఒకర్ని ఒకరు నరుక్కుని చావలేదు కద!

"వాళ్ళేరీ?"

వాళ్ళ నంగతే తనకు పట్టనట్టు.

"ఎక్కడికో చచ్చారు. మళ్ళీ వొస్తారు భోజనానికి!" అని విసుక్కుంది.

ఆమె అంత దగ్గిరగా నుంచోడం యీ రాత్రి నాకు కలవరం పుట్టిస్తోంది. ఆ చీకట్లో ఆమె నాకు చనువైన అరుణగాక, యెవరో కొత్త స్త్రీవలె తోస్తోంది. నా మేళ్ళు ఆమె మెడ కింది సున్నితనానికి మూర్ఛలు పోతున్నాయి.

ఈ రాత్రికి వాళ్ళిద్దరూ అట్లానే పోకూడదా?

"నేను నీ దగ్గరే వుండిపోతాను. ఈ గోలలన్నీ పడలేను."

"ఉండిపో." ఈసారి 'సిన్‌సియర్ డిజైర్'తో అన్నాను ఆ మాట. "కాని వుండవు."

"మరి లిల్లీ!"

ఏదో కాను వుంటే, లిల్లీకి కాను అడ్డమో, తనకి లిల్లీ అడ్డమో అనట్టు.

(4)

"నీకు తెలీంది ఏముంది? చిన్న పిల్లమల్లే వూరికే ప్రశ్నలు వేస్తా గాని!" అన్నాను.

"ఎందుకు వుండనూ?"

అని నవ్వు ఆడుగుతోంది.

"ఒక్కొక్కరం ఒక్కొక్క పిచ్చితో వుడతాం. ఎంత ప్రయ త్నిందవీ తప్పించుకోలేము. తప్పించుకున్నాం, తప్పించుకుంటున్నా తప్పించుకోగలం అనుకుంటాం అంతే."

"అవునులే, కాని నీతో వుండిపోతే, ఎంత శాంతంగా వుంటుంది!"

ఆమె జీవితమే అంత! ఎప్పుడూ, శాంతి, శాంతి అని శాంతిమ కోసం కాని శాంతిని ఒక నిమిషం భరించలేదు.

ఎక్సైట్‌మెంట్ కోసం శాపం పొంది పుట్టింది.

నా చెంపలు రాస్తోంది.

ఎంత పావున్నాయి ఆ నిమిషాలు!!

"ఎందుకు సరిగా ఉపచారం చేసుకోవు?"

"ఆ మాట అడిగేవాడు లేక!"

"లిల్లీ?"

తమాషా ఆడవాళ్ళ హృదయం - ఇంతైనా యింకో ఆడపిల్ల లి ఆమె హృదయానికి ముల్లుగానే వుంది - చెండేళ్ళకోసారి యెక్కడ్నించో వూడిపడే ఆరుణకి — నా మీద యేమీ ప్రత్యేకం, గొప్ప ఆకర్షణలే ఆరుణకి!

"లిల్లీకి నా చెంపలు అంత ముఖ్యం కాదు."

"ఏమి?"

"ఏదో నే ననే వ్యామోహంలో యివన్నీ చూడదనుకుంటాను."

"చూడకేం? చేతులకే యింత గరుకుగా వుంటే పాపం!"

నవ్వింది-చిన్నగా, సిగ్గుకో, కొండల మీద గొర్రెల మెళ్ళో గంటలు టింగు మన్నాయి.

"ఆప్పుడు—పూర్వం-చంపలు ఎంత మెత్తగా వుండేవి! ఇంకా మీసాలు కూడా రాలేదు."

"అదీ జ్ఞాపకం వుంది!"

"అయినా మెత్తని చిన్న వెంట్రుకలు తగిలిన చోటల్లా చక్కలిగిలి పెట్టి తిమ్మిర్లెక్కించేవి."

వీటిదీ కావలిసే మాట్లాడుతోందా? మెల్లిగా ఆమె వేళ్ళు నా బుజాలకిందా, నా వెన్నెముకకీ చాలా నేర్పుగా నరాల్ని నొక్కుతున్నాయి కావలిసేనా? ఏదైనా వర్నన్ వుందా? కాదు, ఆమెకి -ఆమెవలె చాతుర్యం గల స్త్రీకి—అదంతా సహజం — కోయిలకి మధురమైన కంఠంవలె, కోతికి గంతుల వలె.

కాని నాలోనించి ఎప్పుడో పోయిన ఆకర్షణల్ని మేలు కొలుపు తున్నాయి ఆమె వేళ్ళు, ఆ రాత్రి.

ఎక్కడో రోడ్డు మీద దీపపు మెత్తని ఇన్‌డైరెక్ట్ కాంతి కొంచెంగా ఆమె బుట్టమీద మాత్రం పడుతోంది. ఒకడు 'కైమా వడలో' అని కేక వేస్తున్నాడు. ఇద్దరమూ అట్లా నుంచున్నాము. ఒకర్ని ఒకరం వాదలలేక-ఏం కావాలో స్పష్టంగా తెలీక-తెలిస్తే ఒకరి కొకరం సంకెళ్ళ మవుతామనే భయంతో - కామంతో వరుసల మీద నుండిపోవడం కన్న ఎంత మధురాలు అట్లాంటి విషయాలు?

* * *

భోజనాలు దాదా మీద యేర్పాటు చేశారు. రెండు వళ్ళాలనిండా చంపకపూలు తెచ్చారు. ఆ చంపక పువ్వు మల్లే మార్వ సముద్రంపైన మెరుస్తోంది. వీస్ట్ ఆ పాడు సూటు పారేసి తెల్లని లాల్చీ వేసుకుని శుభ్రంగా కనపడుతున్నాడు. నేను విస్తళ్ళని భక్ష్యాలతో అలంకరిస్తున్నాను. ఈ లోపల నాగన్ అరుణని చీకటి చెట్ల కొమ్మల్లో మిణుగురు పురుగుల మధ్యకి తీసుకుపోయి యేమేమిటో మాట్లాడుతున్నాడు. వీస్టు వాకండివ్వరం లోనూ, పిట్ట గోడనించి కిందికి ఆదుర్దాగా వాళ్ళ వంక తొంగి చూడరం లోనూ, నా వంక "మీరు వుండి కూడా ఇంత ఉపేక్ష చేస్తారేం?" అన్నట్టు చూడటంతోనూ, కాలు కాలిన పిల్లిమల్లే అన్నీ వాలక తన్నేటట్టున్నాడు.

"వద్దన అయిందర్రోయ్! గణ, గణ గజా." అన్నాను వీస్ట్ ఆవస్థ చూడలేక.

చల్లగాలి వీస్తోంది. దూరంగా కిందివించి జట్కాల చప్పుళ్ళూ మోదాకవళం అరుపులు వినపడుతున్నాయి. విస్తళ్ళు బిలేబీలతో, బొగ్గా ఖాతు గిన్నెలతో, ఆలూ వలావ్ బిలువులతో తేజరిల్లుతున్నాయి. చంపక పువ్వుల పరిమళం మత్తెక్కిస్తోంది.

"వాడు, ఆ తురకవాడు పరమద్రోహి, మిస్టర్! పాపం ఆ అమాయకురాలు అరుణ తన గొప్ప హృదయంతో అనుమానించక యెట్లాగో పొరబాటున వాణ్ణి నమ్మి ప్రేమం చేసింది. వాడా? నమ్మిన వాళ్ళని నాశనం చేసే మహనీయుడు. మీరన్నా కొంచెం వార్నింగ్ ఇవ్వరాడి."

చిన్న పిల్లలంత పిచ్చివాళ్ళు మొగవాళ్ళు— స్త్రీల విషయంలో.

కాని నా అవస్థ కూడా అట్లానే వుంది— ఆ మహమ్మదీయ సోదరుడు అరుణని చీకట్లో మనాపల్లైజ్ చేసుకోడం. ఎందుకు ఈ ప్రేమలన్నీ అరుణకి? ఆ మాత్రం మత సాంప్రదాయాలన్నా యోచించ కూడదా!

ఈ కథ చదివే వాళ్ళ హిందూ హృదయాలకి ఎంత బాధగా వుంటుందో చూడకూడదా? నాకూ వీస్టుకి వున్నంత బాధా వుంది. కాని లోపలే అణుచుకున్నాను. మన ఇన్టిన్‌క్ట్స్ చేసే అడావిడి బైటికి కనబడకుండా ప్రయత్నించడమే నాగరికతకి ప్రథమ లక్షణం! అందమైన స్త్రీ పోతూవుంటే ఒకడు బూతు మాట విగ్గరిగా అన్నాడు. ఇంకొకడు లోపల కోరుకుని కను కొలికిలోంచి చూసి, తల వొంచుకుని పోయినాడు. ప్రథముడికి రాడి అవి దుర్నామమూ, ద్వితీయుడికి చాలా సత్పురుషుడూ, అన్యకాంత లబ్ధం బైన మాతృభావం చూపే అభినవ ప్రహ్లాదుడని ఖ్యాతి.

అయినా నా మనస్సులో మాత్రం పీడిట్లా నా ముందు యాడవక పోతే బెళ్ళారా. ఆ సాహాయి గడ్డం పట్టుకుని పూయించి, అరుణని మెడ పట్టుకుని లాక్కు రారాదా? నాకు ధైర్యం లేని పని, నేను ఏ పని చెయ్యడానికి పిగ్గుపడతానో ఆ పని యీ వీస్టు చెయ్యకారా అనిపిస్తోంది.

"మీ ఉద్దేశ్యమేమిటి చెప్పండి? ఈ గోలలన్నీ ఐపోయిం తరవాత అరుణ నాతో వొస్తుందంటారా?"

"వొస్తావని చెప్పిందా?"

"ఇదేమిటీ? ఈ మాత్రం తెలీదా నాకు" అన్నట్టు చూశాడు.

"రాక? ఎన్నిసార్లు చెప్పింది? నన్నే ప్రేమించిందండీ, నాలో ఏమీ గొప్పలేదా? అయినా—"

చాలా గొప్ప వుంది అంటానని కొంచెం ఆగాడు.

"మరి ఎట్లా ప్రేమించిందో నన్ను, నేను లేకుండా బతకలేదు."

"అరుణ సంగతి మీకేం తెలుసు?" అన్నాను అతనిమీద జాలివడి.

"తెలీకేం?"

ఆలోచించాడు.

"తెలీదు లెండి. కాని ఆమె హృదయం సంగతి నాకు తెలుసు. వీడెవడో దెయ్యంలాగు పట్టి ఆమెని బాధిస్తున్నాడు. గాని వీడ పో పోతేనా?"

మ టలతో తన అదృష్టం వర్ణించలేని పాడువలె వచ్చాడు.

సృష్టి ఆదిగా స్త్రీలో పురుషుడి విశ్వాసాన్ని, ఆ విశ్వాస లా న్ని లక్షల మాట్లు మోసిన వక్రాలు ఆకాశమంతా వక్రి నవ్వాయి.

ఇంకా మాట్లాడదామా, కొంచెం కళ్లు తెరుద్దామా అనిపించ నాకు. వలలో చిక్కుకున్న అడివి దున్నవలె తన్నుకునే ఆ మనిషిమీ జాలేసి. కాని చాలా సంస్కారం వున్న మనుషులే, ఎంతో విచక్షణా జీవితాన్ని చూడగల మేధావంతులే, మానవ స్వభావాన్ని స్టడీ చేసిన వా తులే– స్త్రీ వ్యామోహంలో కాలు జారేప్పటికి, కళ్ళు కనపడక, గొయ్ వి వేసేవాడి చెయ్యి కరిచే కుక్కల్లాగు వర్తిస్తారు. ఏం లాభం అని హె కున్నాను.

"చూడండి, ఏమిటి యిల్లాంటివి వొప్పుకుంటారు. ఏం మర్యా ఆట్టా వొంటరిగా చెట్ల కిందికి తీసుకుపోతాడు! స్నేహమైతే వయ్యగురి స్నేహం? ఆమె యే మెరుగును, అతనెంత దుర్మార్గుడో? అసలు అయ సంగతి మనకేం తెలుసు చెప్పండి–"

ఏం చెప్పను? నవ్వనా? అతని బాధని చూసి విచారించనా?

మాదాకవళంవాడు మా గుమ్మం ముందుకి వొచ్చాడు.

"భోజనాలు కాలేదు, పో!" అంటోంది నరసమ్మ.

ఎవరో కొందరు తిండిలేక మాడుతున్నారనే వుంపేనేగాని, వాళ్ళకి లేక మనకి వున్నాయికదా అ.. గాని, ఆనందించలేము గాపుసు, అదీ భోజనంలో కూడా. ఆ రాత్రి వాళ్లిద్దరూ తెచ్చిన వాటిల్లో మిగిలేవి, నలుగురు బిచ్చగాళ్ళు తినవొచ్చు.

వేస్టు! ఎంత వేస్టు! లోకంలో!

మాకు పదార్థాలు వృధా, ఆకనికి ఆకలి వృధా! ఏ కాస్త లోపం ఎప్పుడు కలుగుతుందోవని, ఎంత ఎక్కువగా తయారు చేసుకుంటారు, కూడపెట్టుకుంటారు? త్రీని అంతే! ధనాన్ని అంతే! భోజనాన్ని అంతే!

నాగన్, అరుణా, యిద్దరూ మెల్లిగా వొచ్చి చివరిమెట్టు దగ్గిర ఆగారు. మా గాస్‌లైట్ కాంతి వాళ్ళ వదుసుల వరకు పడుతోంది, ఫోటగ్రాఫరు వేసిన లైటువలె. బీస్టు ఫోటగ్రాఫరేమిటి తన ప్రాణమే వాళ్ళ మీద పిలిపినట్టు చూస్తున్నాడు కళ్ళు కిందినించి, కాని వాళ్ళిద్దరూ ఇది గుర్తించలేదు నాగన్‌కి సరే, అరుణ కూడా యితర ప్రపంచం మరిచి పట్టుంది. అతన్ని, అతని పసుగు పరిమళాన్ని, టీవిని, భాషలో గంధీరాన్ని అన్నిటినీ కాగుతున్నట్టున్నాయి ఆమె కళ్లు. నాకు తెలుసు అదేమీ ఇన్‌పిన్ సెరిటీ కాదని, సౌందర్యాన్ని చూస్తే హృదయాన్నిచ్చేస్తుంది. హృదయంతోపాటు ఇంకేమిస్తుందా అని సందేహం. మూకడానికి పురికించే పింతమృగం లాగు పొంచాడు బీస్టు. ఎట్లా గడుస్తుందబ్బా యీ రాత్రి! పవరికి వొచ్చి కూచున్నారు. ప్రారంభించారు భోజనం. ఒక్కరూ మాట్లాడరు. వాళ్ళిద్దరూ, ఒకరికొకరే కాని, మేమిద్దరం లేనట్టే, బీస్టు గోంగూర వచ్చడి కారంతో కాదు, తన లోపల్నించి వొచ్చే పొగలతో వొగరుస్తున్నాడు. నేను కొంత ఆదుర్దా, కొంత భోజనపు రుచీ, కొంచెం లిల్లీ లేని

కొరకా, కాని చాలావరకు, అరుణ, నా దగ్గిరిగా, నా పంక చూస్తూ కూచో లేదనే దిగులూ. ఏమిటది ఆ రాత్రి నాకు కూడా- ఎందుకూ?

గాలిలో "టెన్షన్" ఎక్కువయింది.

ఒక్కరికి— చాలా రుచులుగల పిస్టువి ఆరగిస్తున్నామో— వెర్రి తింటున్నామో భేదం తెలీదనుకుంటా— అరుణ సంగతి చెప్పలేము గానీ పది రూపాయల ఖర్చు. ఆర్డరూ యెత్తు ఆనందం కలగలేదు ఒక్కరికీ. ఆ మధూకరం వాడు తిండిలేక యింకా అరుస్తున్నాడు పీధి చివర.

విచిత్రం జీవితపు విలువలు!

భోజనం కాగానే అరుణ చివాలున లేచి లోపలికి వెళ్ళింది. ఆడ మొగవాళ్ళు చేస్తే తప్పు. కాని, ఆడవాళ్ళని ఏమీ అనడానికి వీలులేదు. మొగవాళ్ళు తెలుసుకోలేని అవసరాలు, దేహ, మానసిక, ఆత్మావసరాలు ఎన్నో వుంటాయనే మిస్టరీలో యిల్లాంటి చిక్కు సమయాల్ని సులభంగా దాటారు ఆడవాళ్ళు— అనాది నించి. వెంటనే అందుకోనమే కాచుకు వున్నట్టు, నాగన్ వస్త్రం చెయ్యి పట్టుకుని దూరంగా తీసుకు పోయాడు. ఎంగిలి విస్తళ్ళూ పీస్ట్ వాకబే ఐనట్టు.

"భాయా!"

ఆ పీస్ట్ ఆ సాయేజు వేనా, లేక యీ రెండో ఆయన్ని కూడా యీ రాత్రే తినెయ్యనా అన్నట్లు చూస్తోంది.

"భాయా, అరుణకి నా మీద శాశ్వతమైన అద్భుతమైన ప్రేమ వున్నదంటారా? మీ ఉద్దేశ్యమేమిటి?"

ఈ సాయేజులకి ఆభమూ, శుభమూ ఏమీ తెలీదు.

"ఇష్టం లాగే వుంది."

"మరి వాడు?"

"వాడా! వుత్త వీస్టు. వాడికేం తెలీదు, వాడు—ఖర్చ పొరబాటు."

"పీడు కాదయ్యా!"

"రైల్లో ఆమెతో దిగాడు, ఆ బ్రాహ్మడు."

"బ్రాహ్మడా—యెవరా బ్రాహ్మడు?"

"యెవరైతే నాకేం? ఎందుకా బాధ?"

సాయేబు లేడు, నా ముందు. వీస్టు వున్నట్టుండి లోపలికి పోతున్నాడు. అతని వెనక తొరగా సాయేబు కూడా మాయమైనాడు. విరహంతో, పెరుగు అలుకుళ్ళతో గాను లైటుకింద మరీ తెల్లగా మెరిసే విస్తళ్ళకేసి చూస్తున్నాను. ఒక్కణ్ణీ. చిత్రమైన రాత్రి అది!

బ్రహ్మడా? ఆ బ్రాహ్మ డెవడు?

అరే-సిగరెట్లూ, కాంబూలాలూ ఏవీ? బుట్టలో వుండిపోయినాయి గావును. కిందికి వెళ్ళి చీకట్లో వుత్త బుట్టలు వెతికాను, లేవు. కిళ్ళీకొట్టుకు పోయి కొనుక్కుని పైకి వొచ్చేటప్పటికి ముగ్గురూ కులాసాగా కబుర్లుచెప్పుకుంటో తిరుగుతున్నారు. కులాసాగానేనా? ఎందుకంటే నావంక చూసి కూడా యెవరూ నవ్వు పిలవలేదు. సిగరెట్టుమీద నా కసినంతా చూపుతో నా బాధా ధూమాల్ని ఆకాశంపేపు వెదజిమ్ముతున్నాను నేను.

నాకే గనక ఆమెవంక చూసినప్పుడల్లా, ఆమె నవ్వూ, ఆమె నడక పిదుల పూపూ చూసినప్పుడల్లా, గుండెల్లో కలుక్కుమనకిపోతే, వాళ్ళ గోలలు, వాళ్ళ కాపాలు, చూపులు, అరుణ ఆందం, రాత్రి కాంతం, ఎంక ఎన్‌జాయ్ చేసివుందును? కోక్కు అనేది తలెత్తగానే 'నాకు' అనే అగ్గి ఆంటుకోగానే, అంతా బాధ తీగెలతో కిళ్ళను అల్లుకుంటుంది. యీ లోకం-పీమీ అక్కర్లేకుండా లోకాన్ని చూడడం చాలా గొప్ప అనుభవం గావును! వాటకాన్ని చూసివట్టు—మనకేం సంబంధం లేదనే వట్ కాన్షస్నెస్‌తో,

"ఏమిటీ అట్లా చీకట్లో దాక్కుంటున్నావు?"

చప్పున తలెత్తాను.

అరుణ పిలుస్తోంది నన్ను. వేదాంతం చెదిరిపోయింది. కిట్టీ సిగరెట్లు, పువ్వులు, ఆటలు, పాటలు, ముగ్గుర్ని కలిపి నవ్వించడం, చెప్పింగా ఆహ్వానించడం, పెదిరించడం—రెండు గంటలపేపు ఆ పైరాలా మరిచి, నర్కను మృగాలవలె ఆమె చుట్టూ ఆడాము. ఏ యింది పైరాగ్యం? ఆమె కన్నెత్తి చూడకపోతే విరాగం, చూస్తే రాగ చాలా పైరాగ్యాలు ఇంతే.

ఆ రాత్రి ఎక్కడ్నించి తెచ్చుకుంది లోకంలో ఆ గొప్ప ఆకర్షణ - ఆ కడపటి రాత్రి? అదంతా నా మనసు మార్చుకో ఆకర్షణని భావించుకున్నానా, లేక నిజంగా ఆమె యేమన్నా-జన్మాని కం అఖరు దినమని ఏ దేవతల్నో ప్రార్థించి వరం తెచ్చుకుందా? ఆ నిమిషా నవ్వే ఆమె వంక చూస్తే, ఆమె కళ్ళనీ, కొమ్ముంచి పొట్టమీది పర్వతం నీడనించి కిందికి జారే నదివలెనడే నడుమునీ చూస్తే చిందు తొక్కే కుచ్చెళ్ళ వెనక పాదాల్ని చూస్తే జన్మమంతా ఈమె హస్త విగువులో, ఆ నవ్వు పెదిమ కళ తళలో, ఆ నల్లకళ్ళ నీడల్లోకాక, వే యింకో ధ్యాసలో బతకడం యెంత మూర్ఖమా అనిపించింది. ఆ రా ఆమె నాకు కావాలి-అని నిశ్చయం యేర్పడ్డది. నిన్న రాత్రంతా వస్తు చూస్తో, నా పక్కనే గడిపింది. నేను అప్పుడు ఆమె పేపు చూడనన్నా లేదు, ఏ మొచ్చింది నాకు? ఏ పొరలు కమ్మాయి నా కళ్ళని? ఏ దెయ్యం నా మనసుని పట్టింది?—ఆమెని అన్ని గంటలు—ఈ అందాన్నంతా ఉపేక్షచేస్తో వదుకునేందుకు నిన్న అనుకున్నాను.

విలువల్ని మనసే కల్పిస్తోంది. మనకి కావాలని కోర్కె పుట్టిం
గా ఎంత విలువైన పదార్థమైతేనేం మనకేం గొప్ప!

ఒక్క నిమిషం విడిగా చిక్కితే! కాని నా కోర్కె తెలుసునేమో,
క్కడు!

"రహస్యం."

అన్ని యెన్నిసార్లు పిలిచినా, పకపక నవ్వి.

"నీ రహస్యాలు తెలుసులే" అని గంతులేస్తోంది.

చివరికి డెస్పరేట్ ఐ, ఓ మూల అందుకుంటే తీరా చెవి యిచ్చి
ను చెప్పకముందే—"నాగన్ చూడు, నీ గడ్డాన్ని చీపురుకట్ట అంటు
న్నాడు" అని నవ్వుతో పరిగెత్తింది.

"మీరూ జాతకం చెబుతాను చెయ్యి చాపండి" అన్నాడు నవ్వి బిస్వ.
ం దగ్గిర కూచున్నాం.

"పెళ్ళి లేదు. జీవితమంతా వొంటరితనం—ఈ చిన్న గీత లిల్లి."

"చిన్న దేమండీ, చాలా బలుపు" అన్నాడు నాగన్.

"ఇంతే బతుకు. ఏమీ మార్చలేదు, ఏదో పుస్తకాలు రాస్తారు.
రికి సన్యాసులై పోతారు."

"ఏమిటి పిచ్చిముండ సన్యాసై పోకాడా?—ధనుర్మాసాలు మా
ంటికి భిక్షకి, ఇప్పుడే చెప్పి పెట్టుకున్నాను, అబ్బాయ్!"

తన చెయ్యి చూపించింది.

"గొప్ప హృదయం—కాని సౌఖ్యం లేదు. ఎప్పుడూ అశాంతి."

"ఇంతే! నా జీవితం యెక్కువ కాలం భరించలేనే!"

"ఉండండి. పిల్లలు లేరు. పెళ్ళి అవుతుంది. వుండండి. గొ అదృష్టం వరుతుంది."

"ఎప్పుడు?"

"ఎన్నేళ్ళు మీకు? అయితే యాడాది కిందటే వట్టాలిసింది. అప్ప మంచేనా! డబ్బు, భర్తకి గొప్ప హోదా, ఎవరో గొప్ప మిని....ఇ ష్టాయన్ను అక్కణ్ణించి చివరిదాకా అఖండ సౌరాజ్యం—"

"ఎవరో నవాబ్-మహారాజా....అప్పుడు మా వంక చూస్తా యిట్లా ఆడుతున్న రాత్రి జ్ఞాపకం వుంటుందా?"

అరుణ గంతులేస్తోంది. గొప్పదగ! అఖండ సౌరాజ్యం మ రాజు—నవాబు.

"పేరెల్లి రాణంట"

అంటో గంతులేస్తోంది.

"నాగన్, నేను సంతోషం పట్టలేను. నవ్వెత్తుకో!" అంటో వీ కండా పరిగెత్తుకోంది.

"పిచ్చినుండా, నీకు మా రాజ్యంలో హెడ్మాస్టరు పని యి స్తాములే!"

బీస్టుగాడు మౌనంలో పడ్డాడు. ఆ రాత్రికి తన జాతకం సం యోచించు కుంటున్నాడా!

నాగన్ ఆమెని గట్టిగా కావలించుకున్నాడు! స్తంభం వెనక నీకు నా రక్తం పరవళ్ళు తొక్కింది. రెండు నిమిషాలా గాఢమైన పూరి అ దూరానికి, నా దగ్గరికి కూడా వినపడుతోంది.

"అబ్బా, వుండు." అంది అరుణ కంఠంలో కోపం, ఎప్పటి లేంది.

దూరంగా వెళ్ళి, ఎంతో చివర, పిట్టగోడ లేని వేపున కాళ్ళు కిందికి వేళ్ళాడేసి కూచుని కటిక చీకట్లోకి చూస్తోంది. నాగన్ వెనకాల వెడుతున్నాడు. ఆమె వెడ తిప్పకండానే.

"వొద్దు నాగన్, వొచ్చావంటే కిందికి దూకుతా" అంది.

ఆగాడు. మళ్ళీ యే మూలించాడో యేమిటో, లోవల నవ్వుకుంటో వెడుతున్నాడు. ఆ తెల్లని పళ్ళతో చీకటిని చీల్చుకుంటో అతను వెళ్ళడం యిష్టంలేదు నాకు.

"వెళ్ళకండి నాగన్, అరుణ నెరగదు. నిజంగా దూకుతుంది."

నా మాటలు నిజమా? నేనే నమ్మానా? ఏమో ఎవరికి తెలుసు?.... అతను వెళ్ళకూడదు. అదీ వుద్దేశ్యం.

ఆగాడు. అరగంటయింది. ఒక్కమాట లేదు. ఏం చేస్తున్నామూ? మాకు తెలుసు. ఆ పూల జాకెట్టులోంచి పొడుగ్గా, నిలువుగా, మెడ దగ్గిరికి, ముడి, మెరిసే తల, కింద వెన్నెముక నించి, వొంగి పక్కలకి చాచుకున్న వీరుదులూ—చూస్తున్నాము. ఆమె మాత్రం ఏమీ చలించలేదు. అంతసేపూ మేము ఒక దవ్వా సిగరెట్లు తగలేశామూ ప్లేయర్స్. వీస్టు దగ్గిరికి వొచ్చింది.

"చూడండి ఏం చేశాడో పాపేబూ! ఎంత విచారం కలిగించాడో. ఆమె ప్రాణానికి యముడిమల్లే పోగైనాడే ! నేను చెప్పలా?"

నేను మాట్లాడలేదు నా ఆలోచనలో. మీ యిద్దరూ యెవరు? అరుణ నాది! అనుకుంటున్నాను పైకి అనకపోయినా.

ఎందుకు అరుణ అట్లా వుంది. అంత నిశ్చలంగా. భయమేసింది ఏం జరుగుతోంది? హైపెక్షన్‌లో వుందే మనుషుల్ని వమ్మడానికి వీల్లేదు. మెల్లిగా లేచి వెనకగా— కూచున్నాను ఆమెకి. వాళ్ళిద్దరూ వొచ్చి

యింకొంచెం చూశాన చతికిల పడ్డారు. అబ్బా! ఎక్కడ పోగైనారు? పిళ్ళే లేకపోతే, మేమిద్దరం, ఆ దాదా వివర నా చెయ్యి ఆమె నడుం మీద....

"నాకేదో భయంగా వుంది" అంది రాత్రి నుద్దేశించి ఆమె.

"ఎందుకు?" మెల్లిగా మా వేపు తిరిగి కూపింకిట చేసుకుంది. నిజంగానే ఆ కళ్ళలో పెద్ద భయం.

"ఏదో ఆపద రాబోతోంది."

"ఛీ, నీకా ఆపద....నేనుండగా!"

"మే ముగ్గురం వుండగా!"

"రాకన్ మానవు...." అని చదివింది. చప్పున వీడ్చింది.

ముగ్గురమూ ఆమె చేతుల్ని కళ్ళకి పట్టుకున్నాము. ఇది నిజమా? ఎట్లా! నాటకమా? అని సందేహం కలిగింది నాకు. కాని వాస్తవమేనని అంటుంది నా వివేకం.

"నా ప్రాణాలర్పిస్తాను, నీ పాదాల దగ్గిర" అని నాగన్.

"నా సర్వం నాశనం కానీ నీ వాక్కి. దేనిమీద ప్రమాణంచెయ్యను!" అని పీస్టర్.

"నమ్మ గురించి సందేహమా!" అన్నాడు ఈ పీటర్.

ఎట్లా తెలుసు మాకు. కోడి కూసే లోపల మా ప్రమాణాలు ఎంత వరకు ఆక్కరకు వొస్తాయో! మాయ!! క్రైస్తు శిష్యులకంటె గొప్ప వాళ్ళమా?"

"నిజంగా....నా కోసం- నీ నెవరు? విద్యావతినా ఆధికురాలివా.... నా కెందుకు సహాయం చేస్తారు? మీ రెవరు—నీ నెవరు?....కాని, నాకేం?

నేను రాణిని, నవాబును, ఐశ్వర్యం పట్టపోతోంది. నాకేం లెక్క" అని ఒక్క దూకు, పీస్ట్ బుజాల్ని పట్టుకుని దూకి, ఆడుతోంది.

"పీస్ట" ఇంగ్లండులో మొట్లా డాన్సు చేస్తారు? రా, నాతో డాన్సు నెయ్యి, పిచ్చిముండా, బాండు ప్లేటు పెట్టు."

"లేదు."

"అయితే నువ్వే నోటితో పూదు, బాండు లాగు."

"అరుణ కిరణ ఉదయాచల చుంబిత" అని పాడాను.

చప్పున పీస్టని వొదిలి....

"నువ్వే ఉదయాచలం. నేను అరుణ కిరణాన్ని, నిన్ను చుంబిత వలాన్ని చేస్తాను" అని నా వొళ్ళో పడుకుని మెడమీద చేతులేసి తలని వొంచి మూట్టు పెట్టుకుని, ఒక్క గంతేసి లేచింది.

అక్కర్లేని వాడికి యీ వరాలేమిటి? అని ఈర్ష్యతో వాళ్ళిద్దరూ చూస్తున్నారు.

అర్ధరాత్రి అయినట్టుంది. ఆకాశం నించి భూమికి నందేళాలు విన పడేటంత నిశ్శబ్దమయింది లోకం. ఆటల్లోంచి, కబుర్లలోంచి నిశ్శబ్దం లోకి మారాయి. అందరికీ నిద్రపోవాలని వుంది. మా ముగ్గురిలో ఎవరయినా ఆ సంగతి ఎత్తడం. స్వయంవరం పోటీ లాగుంది. నేనుకూడా ఎటీనాలో ప్రవేశించానని వాళ్ళకి తెలీదనుకుంటాను.

"రండి, నిద్రపోదాం" అని అరుణ అనేటప్పటికి ముగ్గురమూ పోలీసు వాళ్ళలాగు లేచి నుంచున్నాము.

ఎప్పుడో పూర్వం ఈమెని, ఈనాడు నా చేతికి చిక్కని ఈ లావణ్యాన్ని, అనేకపార్లు నేను రాత్రులంతా నా చేతుల్లో నా రొమ్ము మీద ఆ పల్లని పెయిగుల తలని, నాకు ఎంతో దగ్గిరగా పదుకో పెట్టుకున్నానని

తలచుకోవడం....ఎన్నడూ ఒక్కసారైనా సరిగా, అనుభవించలేదే-అని పించే వ్యసనం కన్నా శీఘ్రంగా కాల్చింది. స్త్రీల విషయంలో-అనుభవం-కొన్ని హక్కుల్ని-అజన్మాంతపు హక్కుల్ని యిస్తుంది పురుషుడికి.

హాలులోకి వెళ్ళాం.

"పడుకోండి" అని గదిలోంచి మా పక్క చుట్టల్ని విసిరి బైట పడేసి, గది తలుపు వేసుకుంది.

ఇంతేనా యీ రాత్రికి నా గతి? పైగా లోవల్నించి కూనిరాగాలు తీస్తోంది. మేము తనని మరిచిపోయి నిద్రపోకండానా?

కానీ వీళ్ళిద్దర్నీ నిద్రపోనీ! నిన్న రాత్రి నా దయని కోరుకున్న పిల్ల? ఆనిక-ఎట్లా నిరాకరిస్తుంది వస్తూ?

వీళ్ళిద్దరూ ఎక్కణ్ణించి దాపరించారు? వాళ్ళిద్దరూ దాపరించకపోతే నాకీ కొత్త ఆకర్షణ కలిగేదే కాదేమో అనే సందేహం అప్పుడుకలగలేదు. ఈ రత్నపు రాళ్ళకీ, ఈ బంగారు లోహానికీ ఈ విలువకలగడం, ఎక్కువ మంది అవి కావాలని కోరడం వల్లనే నేమో!

వాళ్ళిద్దరూ కూడా? వాళ్ళాగే, "వాళ్ళిద్దరూ నిద్రపోనీ!" అనుకుంటో వుంటారని అనుకోలేదు.

నేను, నిద్ర-కల-అరుణ పక్కలో కూచుని నిన్న రాత్రి మళ్లీ నా మీద అనుకొని లేపుతోంది. వస్తూ ముద్దుపేర్ల కో. చుట్టూ చూశాను. ఎవరూ లేరు. కల గావును. వీళ్లైనారు. గది తలుపు అట్లానే వేసివుంది. ఎన్ని గంటలు? డాబా మీదికి వెళ్ళాను. అప్పుడే చంద్రుడు వాడిలిపోయిన చంపకంవలె సముద్రంమీద వుదయిస్తున్నాడు, పచ్చని వాళ్ళు చేసుకుంటో.

"ఎవరు?"

"సాద్-ఖాయా!"

నాగన్—వీడుస్తున్నాడు. హడలి పోయినాను, అంత పెద్దవాడూ, గర్భంవాడూ యాడవడం.

"ఏమిటి?"

ఆ గదికేసి చూపుతాడు.

"వీన్ను—వీన్ను లోపల వున్నాడు. చూడండి ఆ అక్రమం! చాలా పితలేని పని" ఆశ్చర్యంతో చూస్తున్నాను "పిత" అనే పదం విని చాలా రోజులయింది. అందులో 'నాగన్' ఆ పదాన్ని నా మొహాన పుచ్చ రించడం!

"పూరకుంటారేం? మర్యాదస్తులు మీ యింటో ఏమిటది?"

నాతో! అరుణ, నేను కావిలించుకున్న అరుణ, పెన్నెలవలె చేతికి చిక్కక, విద్యుల్లతవలె ఇటూ అటూ పరుగెత్తే అరుణ, ఈ రాత్రి నాకు పెళ్ళి పడుతుందేమో, నామీద నాకు స్వాధీనం తప్పి ఏమన్నా చేస్తానేమో అనేట్టు బాధపడే నాతో యీ మొర!

"వాళ్ళ యిష్టం."

అదిరి పడ్డాడు.

"అదేమిటి? వాళ్ళ యిష్టమంటారు!"

వినిపించుకోక పచార్లు చేస్తున్నాను. పెంటబడ్డాడు. పిళ్ళిద్దరూ ఎట్లా నవ్వుతారు, అని కోరుకొంటున్న నా పెంట!

"ఆమె యిష్టమంటా దేమిటి? ఏ మాత్రమూ కాదు. నాకు తెలుసు. వాడిమీద యిష్టం?"

మేడ ఆదిరేటట్టు నవ్వాడు అతి హేళనగా, విట్టర్‌గా.

"ఆ గేదె మీద, ఆ రాయిండు మీద! ఆ సైకాన్ మీద—"

ఇంక మాటలు రాక ఆగాడు.

నిజమా? వీస్టు లోపల వున్నాడా? అంత వీచమా? అంత కన్ను కనపడని కామమా? పువ్వుకన్న మృదువైన అరుణకి? వీస్టా!!!

నాకే చాతనై తేనా? పిళ్ళిద్దర్నీ నొదిలించుకుంటే మాత్రం? అరుణ- ఎవరిది అరుణ? ఈ లోకంలో ఆనందం ఎవరి హక్కు? ఈ విశ్వ సౌందర్యాన్ని ఎవరు దాచుకోగలరు?

"పొమ్మనండి, వాట్ని పొమ్మనండి!" అని నా బుజం పట్టుకుని కూడా వీడుస్తున్నాడు. నాతో, నా ముందు. ఎట్లా చెప్పను? వాడూ వీడూ, ఇద్దరూ భస్మమైపోవాలని కోరుకుంటున్నాను.

ఇతన్ని వొదుల్చుకోవాలి.

"నాగన! అరుణని గురించి మీ అభిప్రాయమేమిటి?

మాట్లాడలేక గుడ్లు తేలేశాడు.

"ఆమె - పుణ్యరాశి — ఈ లోకంలోని మధుర రుతాలూ, పుష్పాలూ, అందాలూ - అన్నీ కలిసి - "

"అది కాదు. ఒక్కర్నే ప్రేమించి, వారినే నమ్ముకుండే మనిషి కాదు. పురుషులు ఆమెకి అట వస్తువులు, ఆమె తృప్తికి ఉపకరణాలు." నా కసి తీర్చుకుంటున్నాను అరుణ మీద.

ఉరిమి చూశాడు నా వంక.

"చాలు ఇంక వాక్కుమాట వొద్దు. ఆమెని, ఆ దేవిని, ఆ పుణ్య మూర్తిని, యేమన్నా అన్నారా - " పళ్ళు కొరికాడు.

నేను నోరు మూసుకుని, ఎందుకన్నా మంచిదని దూరం పోయి నాను.

"నా పిచ్చిగాని, ఆ మాటలు చెప్పటం ఏం లాభం? నాకు పూర్తిగా తెలిసినా, ఏమన్నా నా వ్యామోహం తగ్గిందా?"

"మీరేం చెయ్యరా! సరేలెండి. ఏమన్నా కాసింది. ఆ తలుపు బిడ్డబికొట్టి—హాంగ—నక్కిపడుతున్నట్టే పడుకుని వాడు—వాణ్ణి బైటికిలాగి గొంతు యిట్లా పట్టుకొని —" చచ్చాను. గొంతు నొక్కుతున్నాడు.

"వుండు — వుండు."

"ఎహ్నాకిడమీ పాట్. నా వొళ్ళు తెలీలేదు. కాని వాణ్ణి వొదలను."

ఆపాను, ప్రయత్నించాను. ఆరుస్తాడు, కెవ్వులు చరుస్తాడు. పొరుగు వాళ్ళంతా లేచేటట్టున్నారు. నేను చెంపరరీగా విడ్రుకునిస్తే మంచిది.

అరుణా! అరుణ తలుపుకుంటే పిళ్ళిబర్నీ కూడా ఒక కంచంలో పాలు తాగిస్తుంది. అదేమో ఆమె చూసుకోవలసిందే.

పెళ్లి గా కిందికి జారి తలుపు తీసుకుని రోడ్డుపట్టాను. నిర్జవమైన వీధుల్లో యెక్కడ తిరిగానో ఎంతసేపో. ఏ ఆలోచనలూ లేవు. ఒక ఆలోచన వొచ్చిందా, దాని వెనక ఇంకోటి. భయం, బెలసీ, సందేహం, ఆశ్చర్యం, అసహ్యం, నా మీద నాకు జాలి, ఈ అరుణ యెట్లా ప్రేమ పయిందని కోపం. అటువంటి వాళ్ళని చేరతీసే మనిషిమీద ఏమి టీ వాంఛ అని నా మీద కోపం.

•

ఈ జ్వరం, యీ శాపం, యెట్లా వొదులుతుంది? ఈ మధ్యలేనిది-కి రాత్రికి యెందుకు ఈ పెత్రిమోహం కలగాలి? ఎట్లా బతకడం! ఇంగా ఆ బీస్టు గదిలో చేరాడా! పుష్పానికన్న మృదువైన అరుణ శరీ

రాన్ని, నిన్న రాత్రి నా వంక నవ్వుతో చూస్తో పడుకున్న అరుణ ఆ పెదవుల్ని — ఎంత అహంభావం పురుషుడికి! ప్రేమించాడా, తనంత సుందరుడూ, రసికుడూ, మోహుడూ - యింకెవరూ లేరనుకుంటాడు, కాని ఆ బాధ! ఆరాత్రి కోల్పినబాధ! దూరంగాపోలేను. ఆయింటోకిపెళ్ళి, నిజాన్ని యెదుర్కోలేను. నిజంగా గదిలో వున్నాడా? వుండడం నిజమైతే అక్క హత్య చేసుకోవలసింది. నిన్న రాత్రి, ఆమెకి ప్రియులున్నారని నాకు తెలీదా? తెలిసినా బాధలేదు. ఈ రాత్రి యిట్లా యెందుకైనాను?

వెళ్ళాను. కాళ్ళీడ్చుకుంటో, మేడమీద దీపాలు, కంఠాలు, వీటి కొత్త గోల? చంపాడా?

ప్రజలా? పోలీసులా? బావుంది. ఆ వీస్టు చచ్చిందంటే కొంత తృప్తిగానే వుంది.

నేను గుమ్మంలో అడుగు పెట్టానోలేదో, యిటూఅటూ ఇద్దరుగట్టిగా పట్టుకున్నారు. హడలిపోయినాను. నోట అరుపు కూడా రాలేదు.

"థాయ్!"

"మిష్టర్!"

నాగస్, వీస్టు ఇద్దరూ! ఇద్దరి మొహాల వంకా చూశాను. ఇద్దరూ బూజం ఫ్రెండ్స్ (Bosom friends)—

"ఎవరో వొచ్చారు."

"వాడెవడు అరు...."

"ఆ బొంబాగాడికి అదేం అధికారం?"

"అరుణ—అదేమిటి అట్లా భయపడుతుంది! భయం అంటే యెరగని—"

"మాస్టర్ సాబ్, వాళ్ళు పిల్లేదు మన యింటో."

"పిల్లేదు పంపెయ్యండి."

"పంపడం కాదు, చంపేద్దాం."

"వీడ్డు నువ్వు ఆపంగనామాల వాడ్డి, నేను ఆ బొందంగాడ్డి—"

"నువ్వు ఆ ముపలిదాన్ని వేసుకో, మాస్టర్ సార్!"

"ఏమిటది?" అన్నాను.

"చంపేద్దాం."

వాళ్ళతో లాభం లేదని ఆశ్చర్యపడుతూ పైకి పరిగెత్తాను.

కొరకొరగా పరిగెత్తికెళ్ళి, టీకట్లో చూడక ఏదో బిస్తాకి తగిలి, బోర్లా బొక్కలపడ్డాను. ఆ బిస్తా మూలిగింది. దులుపుకు లేచి చూస్తే ఆ బిస్తా మూలిగే ఆచార్ల కింద మూలింది. తెల్ల గడ్డం, చేతిలో రుద్రాక్షల కావళం. ఆంతటితో ఆయన్ని వొదిలెయ్యవచ్చు. ఎందుకంటే కథ ఆఖరయే వరకు రుద్రాక్షలు తిప్పడం తప్ప ఆయన యేమీ చెయ్యలేదు, టీకట్లో నన్ను పడెయ్యడం తప్ప.

హాలు మధ్య కూచుని వున్నారు కథా నాయకులు. కుంటుకుంటో పోయినాను. అరుణ తలెత్తి కూడా చూడలేదు. ఆమె మాటాడిన జ్ఞాపకమే లేదు. మాటలన్నీ జయరావే కానిచ్చాడు. జయరావు తల్లి కూడా వుంది గాని జయరావు అన్న పదానికల్లా ఊత ఇవ్వడం తప్ప ఆమె కూడా వ్యతంత్రించలేదు.

జయరావు ఆరుణ ఆఫీకారి. స్వంత హక్కుదారుడు, సంఘం, లా, నీతి, దేవుడు, దోవన పోయేవారు, అందరూ అతన్ని యజమానుడ్నిగా నిలబెట్టారు. అంటే అరుణ భర్త.

అంతేగాక జయరావు మా నాన్న ప్నేహితుడు. ఇంకా నన్ను కుర్రాడికిందే ట్రీట్ చేస్తాడు.

"ఏమిటిదంతా?" అన్నాడు మామూలు అధికారంతో.

ప్రశ్న వెయ్యడం ఎంత సులభం?

నేను మోకాలు చర్మం ఎంతవరకు భూదేవి తీసుకుందో చూసుకుంటున్నాను.

"ఈ పెధవకారునంతా ఎక్కడ పోగు చేశావు?"

కనుకొలికి లోంచి అరుణ వంక చూశాను. కొత్త పెళ్ళికూతురు వలె అమాయకంగా, సిగ్గుకో తల వొంచుకుని కూచుంది.

"ఏ మాట అంటే ఎటు జారతానో! 'అమాయకురాలు' అబల, సుకుమారి, ఆమెకి ఏం అపాయం తెస్తానో!

"వాళ్ళు...."

"ఓ, వాళ్ళు?"

"చదువుకున్నారు, నాతో."

"ఐతే?"

ఏమంటావు? ఏం చెప్పమంటావు? అరుణా! నువ్వేం చెప్పావు? ఎందుకు పోయినాను బైటికి?

అప్పుడే విచ్చి ముఖంచేసి చూపే పువ్వుని ఎవరన్నా వలిపేస్తారా వేళ్ళల్లో! అప్పుడే నిద్రలోంచి బైటికివొచ్చి చేతిమీద కూచున్న సీతాకోక చిలక కంఠం నులుపుతారా? అరుణ అంత నిస్సహాయంగా, భయపు హృదయంలోంచి పిందుతో చూసింది.

"ఏం చెయ్యమ్మ మరి? కిందనే వుంచాను?"

"కింద వున్నాయా? ఐనా నువ్వెక్కడికి పోయినావు? యీ ఆర్ధ రాత్రి అరుణని ఆ పశువులతో వొదిలి?"

ఏం చూశాడు? వీడ్డు ఎక్కడ వున్నాడు వీళ్ళు వొచ్చినప్పుడు? ఎవరు చెపుతారు నాకు?

"మేనర్ లెస్ ఫ్రెండ్స్" అన్నాను.

"వీడో, చిన్నప్పటి స్నేహితుడివని నమ్మి నీ యింటికి ఒప్పే బాగా చేశావు!"

"మంచివాడివి నాయనా!" అంది ముసలమ్మ.

"ఐనా, నువ్వెందుకు పెళ్ళి చేసుకోవూ?"

అరుణ పెదవుల చివర నవ్వా!

"ఆ రాచర్ల వారి...."

"అమ్మా! వుండు—"

"ఇది ఎందుకు వొచ్చింది యిక్కడికి ఆసలు?" అన్నాడు.

ప్రశ్న రావుంది!

ఆ మెట్ల మీద చప్పుడు వాళ్ళిద్దరూ వొస్తున్నారు గావును బాబూ!

"స్కాండలస్ (Scandalous) ఈ కాలంలో ఆడవాళ్ళకి వీమీ...."

తక్కింది చేత్తో చూపించాడు.

మెట్ల మీద దగ్గు! ఏది చెయ్యను!

"నెక్స్ట్ ట్రెయిన్"

"నాలుగింటికి."

"ఆ సాయేబు యెవడు పీ యింట్లో? వాడు మేడ మీదికి యెందుకు వగం మెట్లు దిగుతున్నాడు నేను వొచ్చేటప్పటికి? ఆ యెలుగుబంటిగాడు వయం, మర్యాదగా పీఠుల్లో వున్నాడు."

అమ్మా!

కాని, నిజంగా వీళ్ళ ఇన్నోసెంసేనా?

అమ్మా! ఎంత బరువు దించినట్టయింది, నా గుండెల మీద నించి! కాని—

ఆ పంగనామాలవాడు గొణుగుతున్నాడు—

కావళం తీస్కుతో—

"మూడయింది, బైలుదేరదాం." అని.

ఎవరూ మాట్లాడలేదు.

అరుణ మాత్రం నా వంక కొంచెంగా కళ్ళెత్తి చూసింది. కొత్త పెళ్ళికూతురు కళ్లివంక చూసినట్టు.

"అప్పుడే పెడతారా ,రెండు రోజులు వుండండి?" అన్నాను అతిథి సత్కార పూర్వకంగా, మర్యాదకోసం. ఉండరని నాకు తెలుసు. కాని తెలివికన్న, గొప్పశక్తి నా మీద యెట్లాంటి 'జోక్సు' ప్రయోగిస్తోందో ఎట్లా తెలుసు?

"ఇక్కడా! చాల్లే! ఒక్క నిమిషం అరుణని ఈ ఇంట్లో వుండ నిస్తానా?"

ఈ భర్తలంత పూర్ణ ప్రపంచంలో వుంటారా అనుకుంటాను. కాళ్ళ కిందినించి భూమి కొట్టుకుపోయినా, ఇంకా అధికారం తమదే అనట్టు మాట్లాడతారు. భార్య జారిపోయినా, భర్త అధికారాన్ని చేతుల్లోనే పట్టుకుని డాబుగా కూచుంటాడు, పారిపోయిన దొంగవాడి పై బట్టను పట్టుకుని ప్రతాపాలు కొట్టే పెద్ద మనిషిలాగ! పారిపోయిన గుర్రం కళ్ళం దగ్గో పట్టుకుని కళ్ళెంకోసం గుర్రం తిరిగి వొస్తుందని ఆశపడ్డే వెర్రి వాడులాగు!

"నేను రాను."

విశ్వర్థం! ఆచారి మహాశయుడు మాత్రం కొంచెం విగ్గరగా, 'భగవతీ-" అంటో గొణిగాడు.

"ఏమిటోయ్! ఏదో రాదట!" అన్నాడు జయరావు నాతో!

ఈ ప్రశ్నలు వెయ్యడానికి నేను దొరికానా?

"రాత"—అన్నాడు భార్యవంక.

"అడుక్కుతిను" అని అందిచ్చింది తల్లి.

"అదే వయం" అనుకున్నాను. కాని బైటికి అనలేదు.

"ఎందుకు రావు?"

మాటల్లేవు. బైట చల్లని గాలి మొదలు.

"నిన్నేం కష్ట పెట్టాను? కొట్టానా, తిట్టానా, నీకేమన్నా లోటు చేశానా? ఏ మీటింగులకన్నా ఆటంక పెట్టానా? పదిరోజుల కిందట అదేదో కాకినాడలో స్త్రీల మీటింగని బైలుదేరితివి. ఒక్క ఉత్తరం లేదు—నిన్న వెంకటేశం యీ వూరు రైలు స్టేషనులో నిన్ను చూశానని రాస్తే, తెలిసింది."

వెంకటేశమేనా? బింధుల్లో, మాధవస్తుల్లో వెంకటేశమంత వివేకవంతుడు, బుద్ధిమంతుడు, ఆదర్శవ్యక్తి లేడని ప్రతీతి. ఆతని పేరు వింటే ఆ రోజుల్లా ఖిన్న పడకాసు నేను. ఆత్మహత్యకి బుద్ధి పుట్టినప్పుడల్లా వెంకటేశం జ్ఞాపకం వొస్తాడంటుంది అరుణ. మరేం లేదు వాణ్ణి ముందుచంపి, లోకానికి కడవటి వుపకారం చేసి మరీ పోదామని.

వాళ్ళిద్దరూ కింద యేం చేస్తున్నారో పైకి పిలిస్తే పాపం?

"అవును, పుణ్యాత్ముడు వెంకటేశం రాసిందాకా, తెలీనే తెలీదూ!" అంది ముసలి చిలక.

"ఏం మాట్లాడవేం? ఏం లోపం చేశాను చెప్పు?"

ఆ మాటే యీ కాలంలో ఎంతమంది స్త్రీలను, అనాథలను, అమాయకుల్ని అడుగుతున్నారు, పంచాయతులలో, ఇళ్ళలో, కోర్టుల్లో, వీధుల్లో, పదిమందిలో? ఏం లోపమూ? ఆ స్త్రీ వలిగుడి ముందూ చెప్పలేని లోపాలు—ఆమెకే తెలిసి లోపాలు, చెప్పినా లోపాలని లోకంలో వొప్పుకోని లోపాలు! ఈ కొత్త కాలంలో, కొత్త మోహాల్లో, కొత్త పిలుపుల్లో, కొత్త వాతావరణంలో, ఆత్మని పలుదిక్కులకీ కొత్త ఆశలు పెట్టి అశాంతి పరిచే కొత్త కాంతుల్లో, స్త్రీని పాత గూళ్ళల్లో, తుక్కు పురాణ సీతుల్లో, నవీన జీవితానికి ఏ సంబంధమూ లేక వచ్చిన నీతి నిబంధనల్లో, కుళ్ళిన ముసలమ్మల కాసవాల్లో, దుర్భరమైన గృహాల్లో కళ్ళుమూసి, బంధించి వుంచాలని చూసే నేర్పుగల ధూర్త లోపం. కుల గిరులే, దేవతలే, భూమే మారుతూ వుంటే, స్త్రీని మాత్రం, జీవనం తీసి శిలనిచేసి మూల దాచాలని చూసే మూర్ఖపు లోపం! వాళ్ళని బిగుసుంపచేసే వసంతోత్సవం లోక కళ్యాణంగా కలుగుతూ వుంటే, తలుపులు విగింది స్త్రీని "నా మొహం చూడు, నా బొర్ర చూడు." అని కుటుకుకో యెమరుగా నుంచున్న లోపం!

ఎట్లా చెప్పుకుంటారు స్త్రీలు ఆ ప్రశ్నలకు జవాబు!

అరుణ మాట్లాడలేదు.

"ఏం అదేదో చెప్పరాదూ?"

అనుమానం వుంది. ఏదో లోపముందని. అదేదో ఆ మానవుడికే తెలీదు. తెలిస్తే దిద్దుకుందామనే ప్రయత్నం చేస్తాడేమో! ఎందు కిట్లాంటి కష్టం తనకు ప్రాప్తించిందా, తాను ఏం చేశానా, అని విస్మయం చెందే జయరావుని చూస్తే జాలేసింది.

అంధకారంలో, దోవ తెలీక తడుముకోవడమేగా జీవిత యాత్ర అంటే!

"లోపం లేకపోవడమే గొప్ప లోపం కావొచ్చు." అని విట్టు వేద్దామనుకున్నాను కాని ధైర్యం లేకపోయింది. ఆ మనిషిమ్మని చూస్తే. కళ్ళు భ్రమింపచేసే సౌందర్యం కావాలి జయరావుకీ, తక్కిన పురుషులకీ, ఖర్చునీ, మంచాల్నీ పెలిగించేందుకు. కాని ఆ సౌందర్యాని పెంట నడిచే సాధ్యతలు అక్కర్లేదు. అంగీకరించే ఉదారతా లేదు.

పద్మం కావాలి. భ్రమరాలు అక్కర్లేదు. తోలితే ఒక్కొక్కప్పుడు కుదరకాయి. పద్మాన్ని దుమ్ములో నూరవిడుస్తాము, లేక ఆ తొండరలో రేకుల్ని పీల్చేస్తాము.

అయ్యో ఎంత గతి పట్టిందని కనికరించి యెవరన్నా రేకుల్ని పోగుచేస్తే ఆపనిందలు సాగిస్తాము.

"నేను మీతో రాను."

అదే మాట!

"ఆవును ఎందుకు వొస్తావు? సుఖంగా తిరగడం మరిగిందానివి! నీకు మొగాళ్లూ, షోకులూ, నీ ఆటలూ—" అంటోంది.

మొగవాడు పూరుకున్నా, ఆడది పూరుకోదు. ఏ సంగతినయినా మంచాల ఆసహ్యపు 'లెవెల్'కి లాగిందా !

కొడుకు అందుకున్నాడు. తల్లి 'వాల్యూ' తెరిచింది. కొడుకు లోపలి కోపం దాంటోంచి ప్రవహించడం ప్రారంభించింది. ఏదో అనబోతున్నాడు — మరవలేని మాటలు - ఎన్నెన్నో కలిసిపున్న హృదయంలో కలుకుమనే మాటలు అనబోతున్నాడు.

"పోనీ, నాలుగురోజులు ఉండనీండి ఇక్కడ. ఆలోచించుకుని వొస్తుంది." అన్నాను.

"ఇక్కడా? ఈ ఇంట్లో ఏం ఖర్మం నా భార్యకి ఇక్కడ వుండ డానికి?"

తన పెద్ద మేడా, మోటారూ, ఆవులూ, వట్టుకుర్చీలూ కలయ కున్నాడు.

"ఈ రొడీలూ, తురకాళ్లూ."

"ఆదేం పాడు బుద్ధి నీకు? ఈ వెధవలంతరూ నీకు స్నేహితు లేమిటి? ఎటువంటి వంశం మీది? మీ తాతగారు యజ్ఞం చేశారుకదా? మీ పినమామగారు వైశ్యదేవం చేసేవాడు? నువ్వు మరీ యింక బ్రష్టుడివై పోయినావేం?" అంది.

"కాని యిది యెందుకు రావాలి పిళ్ళ దగ్గిరికి? దానికి పుట్టిన బుద్ధే లెద్దూ!" అంది మళ్ళీ.

ఆ మొగాడు స్త్రీ మీద వ్యామోహంతో తన ఆత్మనే వంచన చెయ్యాలని చూసినా తల్లి పూరుకోదు. ప్రేమ గల తల్లి. ఇంకా అంటోంది.

"దాని గుణం దాని రక్తంలోనే వుంది లేద్దూ. దాని పిన్నమ్మ గారు—తెలుసుగా!" నాకు వొళ్ళు మండింది.

"పోసి. వాదిలెయ్యండి."

"ఎందుకు ఒదలాలి?" అన్నాడు జయరావు.

"ఆమె చాలా అవినీతి పరురాలుగా ! అక్రమమైన స్నేహాలు చేస్తుందిగా!"

"ఎవరన్నాడు ఆ మాట!"

"నే నంటున్నాను."

"అంటే పళ్ళు రాలతంకాను ! అరుణ ! అరుణని అంటావా ఆ మాట?"

నా యింటోకి ఒచ్చి వస్మా తంతానంటే! 'నా యిల్లు' అని యీ వాడు జ్ఞాపకం ఒచ్చిందిగాని, ఆనాడు రాలేదు, మరి యెందుకో యే జన్మలో జీవనం నెత్తిమీద కొట్టి ఆ భారాన్ని జీదులు చేసిందో. నా ఇల్లు, నా డబ్బు, నా ఆస్తి, నా భార్య-ఇట్లా యోచించడం చాలా తక్కువ నాకు.

"కోడళ్ళకి కరుకేముంది యీ దేశంలో" అన్నాను.

తల్లి కళ్ళు మెరిశాయి ఆశతో. కాని మొగవాడు — కొడుకు— అరుణ గ్లామర్‌కి దాసుడు. ఏం చేసినా, అరుణ, తనముందే వ్యభిచరించనీ, విషాగాన్ని భరించలేక ఆమర్యాద పడలేక తాను చూడలేని వమ్మిదానికి సంసిద్ధుడైన మొగవాడు—

"అరుణ ఏం చేసింది పాపం! రా పిచ్చి అరుణ. ఇంకా చిన్న తనం ఒదలలేదు, అల్లరిపిల్ల" అని ఆమెని విడవడమనే తలాపువన్నా భరించలేక, ఆమె బుగ్గ పట్టుకున్నాడు.

ఆ దృశ్యం భరించలేక తలతిప్పేసుకున్నాను.

రెండు నిమిషాలయింది. మనసులిది పూడుకో తలుచుకోలేదు.

"పైలు టయిసవుతోంది మరి!"

మౌనం.

"బండి పిలవరా, ఆదే ఒస్తుంది!"

"పిలు బండి."

కిందికి దిగుతూ అరుణ వంక చూశాను. వీడ్కోలు కనుచెప్పు కదల్చలేదు. మెట్ల దగ్గిర నా కంపానియన్స్ ఇన్ మిజరీ companions in misery ఇద్దరూ పట్టుకున్నారు.

"ఏమయింది? ఏమయింది?"

నాకు జవాబు చెప్పే ఓపికలేదు. చెపితే వీళ్ళిద్దరూ యేం గోల చేస్తారో, మాట్లాడకుండా వెళ్ళి బండిని కేకేశాను.

"వెడుతున్నారా?"

ఎంత సంతోషం, వాళ్ళకి? అరుణ వుంటుందనే వాళ్ళ ఆశ, నా కెందుకు?"

తల పూయించి పైకి పోయినాను.

"వెళ్ళి వస్తామమ్మా!"

లేవాడు.

అప్పటికి అరుణ నా వంక చూసింది. నేను కళ్ళు కిందికి వాల్చాను.

"నేను రాను."

"రావూ, రావూ, ముహూర్తానికి."

"రాను."

"ఇంక యీ పాటికి లే."

ఆ కంఠంలోనే తెలుసు నాకు, వాళ్ళతో వెళ్ళదని, కాని వెళ్ళక—?

భార్య భర్త పిలిస్తే వెళ్ళక?— తరవాత ఆలోచన రాదు. మహా సముద్రం.

ఎక్కడో నా విద్యని, విజ్ఞానాన్ని, నా సానుభూతిని, తర్కాన్ని, నేను కష్టపడి నిర్మించుకున్న అభిమానాన్ని, దాటి, ఎక్కడో లోపల నా పితృదేవతల రక్తం—

"బాగా జరిగింది. ఆడది హద్దు మీరి లోకం మీద పడడమా? తురకాళ్ళు, పంగలాళ్ళు వ్యామోహాలా! పో, లాక్కుపో, భర్తవి, ఆధీనం చేసుకో!" అంటోంది నాకు తెలీకుండా కులాన్ని విరాకరించిన నా కులాభిమానం, మతం లేదనే నా మతాభిమానం, స్త్రీ వ్యామోహం పోట్లాడే

పురుష అహంకారం, జెలసీ. చచ్చాయినుకొన్న ఆ ముళ్ళ మొక్కల మోళ్ళన్నీ చిగిర్చాయి, ఆ రాత్రి ప్రవహించిన కుళ్ళునీళ్ళలో. కానీ అప్పుడు వాకు తెలీదు ఆ సంగతి.

సరిగా ఆ సమయానికే ఆ యిద్దరూ పైకి వొచ్చారు.

"ఆరగంటా అయింది" అన్నాడు దీన్దు.

నాగన్ అరుణ దగ్గిరిగా పెదుతున్నాడు.

"ఎవరు నువ్వు?" అన్నాడు జయరావు.

"క్యా? దివానా క్యా?" అన్నాడు సాహేబు.

"పద!" అన్నాడు అరుణని భర్త.

వాళ్ళిద్దరూ రావడంకో అరుణకి కొత్త ధైర్యం మొచ్చినట్టుంది. ఇరవై మంది జయరావుల్ని వచ్చిగా విరుచుకుతినే పాపర్థ మున్నట్టు కనపడే తన ఆరాధకుల్ని చూసి.

"నేను రావని ఒకసారి చెపితే చాలదా? రాను రాను రాను." అని గదిపేపు తిరిగింది.

జయరావు చాలా నాగరికత చెందిన మనసుజి. జయరావులో ఏ మృగాలు గోంగ్రుమన్నాయో!

"రావా-" అని ఆమె బుజం పట్టుకుని లాగపోయినాడు. ఒక్క చిన్న పెలికతో బుజాన్ని తప్పించింది అరుణ. జుట్టు పట్టుకున్నాడు జయ రావు. ముడిలోంచి పువ్వులూ, పిన్నులూ జల జల రాలాయి. ఆడది యెదిరిస్తే భరించగల మొగాడు మొగాడా ? ఒక్క చక్కని పుట్ దార్ కిక్కుతో జయరావుని గోడకేసి తన్నాడు దీన్దు.

"అచ్చా!" అన్నాడు మహమ్మదీయుడు. అప్పటికి ఏకమైనాయి వాళ్ళ ఫీలింగ్స్ పూర్తిగా.

ముల్లామని సంతోషించింది—నా హృదయం. వైటికి నిర్భాంతపోయి చూస్తున్నాను నేను. కాని,

"భగవతీ—" అంటున్నాడు పంగనామాలు ఆయన.

తల్లి మాత్రం కొడుకుని లేవతీస్తోంది.

కొడుకు నోట మాట లేక, చూస్తున్న వాడల్లా తటాలున.

"ఎవడు వీడు? ఎవడు వీడు? పోలీస్, పోలీస్ యెట్లా రావిచ్చావు వీళ్ళని ఏ యింటికి? వీళ్ళ నీ స్నేహితులేమిటి?" అంటో లేచాడు నా మీదికి.

కౌరవ సభలో ద్రౌపదివలె రొమ్ము వగరుస్తో కళ్ళ నివ్వులు రాలుస్తో నుంచుంది, అరుణ. ఆ సభలో దుశ్శాసనుణ్ణి చంపివుంటే ద్రౌపదికి వచ్చే సంతుష్టి కనపడ్డది ఆమె కళ్ళలో కొంచెంగా.

నేను నిందాపరంగా చూశాను వీస్టు వంక.

"అరుణని-అరుణ జుట్టుని- వీడు- యీ పళువు తాకుతాడా."

కోపంగా ముళ్ళే వేదో చెయ్యాలన్నట్టు చూశాడు అరుణ వంక జయరావు.

"ఆ, వే నున్నాను జాగ్రత్త!" అన్నట్టు నాగన్ ఆర్ద్రంగా కదిలాడు కొంచెం. జయరావుని చూస్తే జాలేసింది.

"ఛాయ్! వీణ్ణి బయట పాతెయ్యనా?" అన్నాడు నాతో నాగన్.

అరుణ నవ్వు పెదవుల్లోనే కుక్కుకోలేక పోయింది.

"ఆమె భర్త." అన్నాను.

ఆ 'భర్త' అనే పవిత్రపదం అన్ని దౌర్జన్యాలనీ, అసహ్యాలనీ, క్రౌర్యాలనీ, కడిగిపారేసే మంత్రాక్షరం వలె.

భర్త! ఆ మాట ముందు యిష్టాలు, ధర్మాలు, హృదయాలు, ప్వేచ్ఛలు, ప్రేమలు, పాపాలు-అన్ని తలలు వొంచి తప్పుకోవలసిందే!

పీస్టు, సాహెబ్ తెల్లబోయి నా వంక చూశారు. ఒక్క మాట లేదు. మెల్లిగా హాలు ఆ చివర కిటికీ దగ్గిరికి వెళ్ళి నుంచున్నారు, మాట్లాడకండా. అన్ని మతాలూ తల వొంచవలసిందే ఆ భర్త అనే పదం ముందు.

అరుణ పెదవి విరిచి, కళ్ళు వాల్చింది కిందికి.

ఇప్పుడు స్పష్టంగా తెలుస్తోంది. ఇదివరకు వాళ్ళకి తెలీదు, జయరావుకి వున్న అధికారం. దేవుడూ, పితి, పురోహితుడూ, అరుణ కళ్లీ, ఆశీర్వదించి జయరావు చేతుల్లో పెట్టిన మూక్కు యిప్పుడు తెలిసింది. ఆ భర్త అనే వొక్కమాటతో తమ బాధ్యతల్ని ఒదులుకుని, సంబంధాల్ని కోసేసుకుని ధర్మపరులు, మర్యాదస్తులు, ఉద్యోగస్తులు వొదిలారూ తప్పుకున్నారు.

"తమరు భర్తా, తెలీకేదు. క్షమించండి. ఆమెని తీసుకోండి, కోసుకోండి, మాకేం సంబంధం?" అందున్నాయి వాళ్ళ దేహాలు, ప్రతి స్వేదబిందువూ. వాళ్ళు మాత్రం భర్తలు కారా? కాదో? సంసారపు

వాళ్ళ్ని పునాదుల్ని ప్రశ్నించి ఎదురు తిరిగితే ఆడది? వాళ్ళ భార్యల మీద హక్కులు నిలవాలా? లేదా?

అదే మొగాళ్ళకీ మొగాళ్ళకి వుండే కన్వెన్షన్ అదే ఫెయిర్ ప్లే. ఆ 'ప్లే'లో ఆడది చేరదు. అవ్వి మొగవాళ్ళ క్లబ్బులు.

"రావుటే?"

అన్నాడు జయరావు.

అరుణ వంక చూశాను. నా వంక చూసింది.

"నా ఆరేశన చీర్, దువ్వెన వీపీ?"

వస్నాడుగు తుందేం?

అమ్మా! జయరావు నిట్టూర్పు విడిచాడు.

గదివేపు వెడుతోంది. బుజం మీదనించి నావంక వక్కసారి చూసి. నా బుద్ధి మాంద్యాన్ని కూడా చీల్చింది ఆ చూపు. అర్థమయింది. వెంటనే వెళ్ళాను.

చీకటి గదిలో మరీ చీకటి మూల నా స్కూలు కోటు పక్కన వెతుకుతోంది. చప్పున నా మెడమీద చేతులేసి,

"నేను వెళ్ళను, నేను చచ్చిపోతాను వెడితే, నేను వెళ్ళను. నన్ను వంపకు" అని యేడ్చింది.

"వెళ్ళక—"

ఎన్ని కథలు రాస్తేనేం? కలలు కంటేనేం? కబుర్లు చెపితేనేం? కోతలు కోస్తేనేం? భార్య భర్తతో వెళ్ళనని యెదురు తిరిగి గతిలేదని శరణు చొస్తే—

"పెళ్ళిక—!!"

నా మర్యాద? నా గౌరవం?

"ఇక్కడే వుంటా, సీతో."

"ఆకసు గోల చేస్తాడు."

"చెయ్యనీ, వస్తు రమ్మని, జ్ఞాపకం తెచ్చుకో ఆ మధ్యాహ్నం--"

అన్యాయం, వస్తట్లా యిరికించడం కాని వుంటే మాత్రం నాకేం కాంతి? ఈ గుంపులు? ఈ కొత్త వాళ్ళు, తురకాళ్ళు, మాలాళ్ళు—

ఆంటా యెవరు ఆలోచించినా, యెంత ఆలోచించినా, 'నాకేం వొరుగుకుంది, నాకేం వొరగదు' అనే కదా? 'ఆపెకెట్లా వుంటుంది?' అని కాదు.

ఆ టీకట్లో, ఆక్సెప్షన్‌లో మాటలు లేకండానే మొహాలు కన వడకుండానే నా యోచనలు ఆమెకి తెలుస్తున్నాయి గావును--

"ఎవరూ వొద్దు నాకు, నీ సేవ చేస్తో ఆ మూల పడి వుంటాను. ఇంక యెక్కడికీ పోను యెవరినీ చూడను. లిల్లీకి--"

ఆరుణా, అరుణా! ఎంత పిచగతికి దిగావు? గర్వంతో గడ్డం యెత్తి లోకాన్ని ధిక్కరించే నువ్వు? ఆకాశాన యెగిరే గరుడుడివి- ఇదే మిటి? అని కుంగిపోయింది నా హృదయం.

ఇదేమిటి? ఒక భర్త బెదిరింపుతో ఏమిటి ఇట్లా ఐపోయినావు?

కాని— ఆ భర్తా, పోలీసుల రక్షణా, అర్ధరాత్రి సైరెటి వుండబట్టే కద, ఆమె ఆ ఆటలాడింది!

స్వేచ్ఛ, స్వేచ్ఛ అంటాంగాని, మనవి బంధించి నిలబెట్టే యీ దేశం, సంఘం, కట్టుబాట్లు, మర్యాదలు, ఈ నాచురల్ లాస్, ఫిజికల్ లాస్, సోషల్ లాస్ సరిగా పని చేస్తున్నంత సేపే, మన స్వేచ్ఛా వాదాలూ ప్రణయాలు-శరీరం సరిగా పని చేస్తున్నంత సేపే అనశ్యాలూ శరీరపు విబంధనలకి యెదురు తిరగవాలూ! గంతులూ!

"వుండవోయీ" అన్నాను.

నా ధీయత్వమూ, నా విజ్ఞానమూ, వీటి ప్రోత్సహించింది ఆ మాటని! ప్రేమి నరకంగా వున్నా సంసారమే స్వర్గమని! ఎంత యముడైనా భర్త కన్న మిత్రుడు లేడని!

చప్పున వాదిలి బైటికి వెళ్ళింది.

నేను కదలలేక, ఆ పక్కమీదనే కూలబడ్డాను.

నా సేవత్వం నాకు అప్పుడే తెలుస్తోందనుకుంటా! కాని మెదడు పని చెయ్యడం లేదు.

"అరుణ వెళ్ళకూడదు. నాకు కావాలి," అనే బాధ వొక్కటే కణకలలో కొట్టుకుంటోంది.

కాని వుంటే, నా దగ్గిరే వుంచుకుంటే మాత్రం నాకు దక్కుతుందా? నా ఆసరా చూసుకుని లోకమంతా తిరుగుతుంది.

'నా' అనేది మనుషుల్లో వొదలదు కదా!

నేను గదినించి బైటికి వొచ్చేటప్పటికి ఆ ఐదు నిమిషాల్లో దృశ్యం మారింది. జయరావు చేతివేళ్ళను పట్టుకొని, మలయ మారుతంతో ఆమె జుట్టు ఆతని మొహానికి తగులుతో మాట్లాడుతోంది అరుణ.

"మూడకి, తల్లిని వల్ల మచ్చలు వీసమన్నా వొచ్చాయా? తోటంతా గంతులేస్తోందా? చూడాలని వుంది పిచ్చి ముండని—"

నిమ్మ కాదు అన్నట్టు హేళనగా నన్ను చూసింది.

"నా నవోటా మొక్కని తినెయ్యలేదు కద! పెనక పాక పెంట నెయ్యడం అయిందా? నేను లేకపోతే ఎవరు కత్తిరిస్తున్నారు గులాబీ మొక్కల్ని?"

ఆకసు అమితమైన ఆనందంతో ఆమెలో లీనమైపోయినారు. పిళ్ళిద్దరూ జన్మంలో యెప్పుడన్నా తగులాడారా? అనుకుంటారు చూసిన వాళ్ళు.

నేను డాబా మీదికి వెళ్ళాను. రెండు నిమిషాల్లో అందరూ కిందికి దిగుతున్నారు. ముందు జయరావు, తరువాత అరుణ—పెనక అత్తగారు, తావళం తిప్పుకో ఆచార్లు—జయరావు సామాను పట్టుకుని వీస్టు, అరుణ సామాను పట్టుకుని నాగన్.

అరుణ తలెత్తలేదు. నా వంక చూడలేదు. ఒక్కసారి పెద్ద గాలి వీచింది.

కోడి కూసింది. కింద బండి కదిలింది.

నేను నిట్టూర్పు విడిచి, హాల్లోకి వెళ్ళాను. హాలు నిండా అరుణ తలకోంచి పడ్డ చంపక పూలు.

ఇల్లు బావురుమని యేడ్చింది. సంతోషమంతా అరుణ కొంగున కట్టుకు తీసుకుపోయింది. పైకి వొస్తున్నారు నాగన్, తరువాత దీన్దు— ఆవ్వా పీళ్ళుకూడా పోకూడదూ? వాళ్ళ చేతుల్లో సామాన్లు, పెనక ఆచార్లు— పెనక తల్లి, జయరావు—అతని బుజాన్ని ఆనుకుని అరుణ.

"ఏం లాభం నెళ్ళి. పైలు పెళ్ళిపోయి వుంటుంది. నెక్స్టు పెయిన్" అన్నాడు జయరావు ఉత్సాహంగా.

"పదింటికి."

"పదుకుందాం కొంచెం పేపు."

పక్కలు పరిచాము, జయరావు గదిపేపు చూశాడు. అరుణ పేపు పూశాడు. నా రక్తం గుండెల నించి ఒక్కసారి తలకెక్కింది.

అరుణ ఒక్కత్తా గదిలోకి వెళ్ళి తలుపు వేసుకుంది. నా హృదయం క్షోభించింది. నేనో మూల కన్ను మూస్తున్నానో లేదో, జయరావు వచ్చి నా ప్రక్కన కూచున్నాడు. ఏమేమిటో మాట్లాడాడు. నాకు నిద్ర వొస్తోంది. పొదలదు.

"నిజం చెప్పు. అరుణ పీళ్ళందరితోనూ—అంత పేపు పనులకి కాడిగట్టిం దంటావా?"

"ఛా." అన్నాను.

అంటే అర్థం, హంస బురదని కెలికితేనేం, హంసకి ఆ బురద మంతమాత్రం అంటుతుంది? అన్నమాట.

"ఏమోలే, ఐనా నా కెందుకు? ఇట్లాంటి వ్యవహారాలు తలుపుకున్నప్పుడు—నాకు నిశ్చయమైన రుజువు లేదులే? కాని వాదిలేద్దాం దాన్ని దాని గతికి అనిపిస్తుంది. కాని అది లేని యిల్లే శ్మశానం లాగుంటుంది. ఎట్లాంటి దైతేనేం, పిచ్చిపిల్ల—దాన్ని వొదల్లేను. దాని పాపం దానిది!"

కాని నిద్రరాదు. అన్యాయం చేశాను, దిక్కులేక శరణు జొచ్చిన అరుణని. ఆజన్మాంతమూ ఆమెవి కోరుతోనే వున్నాను—కాని యెప్పుడూ యే సహాయమూ నానించి అడక్క, అవ్యాజంగా, సంశయ రహితంగా, తన దివ్య సౌందర్యాన్ని నాకు వరంగా యిచ్చిన అరుణ, ఏ కష్టదశలోనో, యే నిరాశలోనో, యే భయంవల్లనో, ఎన్నడూ ఫెయిల్ కాని మిత్రుణ్ణి ఒక్క సహాయం అడిగితే, నిరాకరించాను. ఎట్లా తెలియ చెయ్యను? ఆప్పుడెట్లా? పెళ్ళిలోపల వ్యవధి దొరుకుతుందా! ఆప్పుడు....? ఉండిపోతుంది. మళ్ళీ జయరావు చేయి చేసుకుంటాడు. నే వద్దం పోవాలి—తగాదా. మునలిది ఏడుపు. పూరి పెద్దమనుషులు, మా బడి కమిటీ మెంబరు, పంచాయతీ, సరే భక్తితో వుండకపోతే నువ్వు వొదిలెయ్యమని నాకు ఆజ్ఞ పెట్టడం. 'ఆమెకి నా మీదే యిష్టం' అనగలనా? వుద్యోగం? ఆమె నన్ను వొదలదట. ఈ యింటోంచి వెళ్ళదట! నేనేం చెయ్యను అనసా? ఏది పాలుపోకముందే కొంచెం కునుకు పట్టింది. అరుణ నవ్వుతో నుంచుంది నా ముందు. నా కళ్ళ ముందు. ఈ అరుణ కాదు, యీ కాపరంతో, యీ వాంఛలతో చిరాకులతో నలిగిన అరుణ కాదు. పద్నాలుగేళ్ళ బాలిక, అప్పుడే పమిటలకి ఉత్తరీయాలు వేస్తోంది. ఇంకా చాతకాదు, పమిటి ఖారితే లాక్కునే సిగ్గు కూడా లేదు. వొళ్ళు జల్లుమని మెరుపు వొచ్చింది. ఎన్నేళ్ళయింది?

అది పెన్నెల రాత్రి అంపిరం దాబాపీద పడుకున్నాము. జయ రావు....ఇంకా కొత్త.... ఆ రాత్రి, కార్యం తంతు కాకముందే అరుణని కన దగ్గిరికి పంపమన్నాడు. అరుణ గజ గజ వొణికింది. తల్లి బాలిపడి విరాకరించింది. కోపంతో దాబా మూల పడుకొని గర్రు కొడుతున్నాడు.

అందరూ నిద్రపోతున్నారు. నిద్రరాదు. ఆ పెన్నెల్ని చూస్తే పెర్రి. పట్టగోడ దగ్గిర నుంచుని కృష్ణవేపి చూస్తూన్నాను. సీతానగరం కొండల నీకట్లు ఏదో ఆశ కొలిపి బాధిస్తున్నాయి. పెద్దయినాక పిల్లలు "మామయ్యా, కొంచెక్కుదాం," అంటే "ముళ్ళు, రాళ్ళు, ఎందుకు ఇక్కట్టించి చూడండి" అంటాము.

కాని చిన్నతనంలో, అదంతా — ఇంద్రజాలం - కొండలు-తెలీని, అందని, ఆశపెట్టే స్వర్గద్వారాలు-స్త్రీ శరీరాలవలెనే.

నా పక్కనే గంధం పరిమళమూ, తలలో మువ్వం పరిమళమూ కలుపుతో వొచ్చి నుంచుంది అరుణ.

కొయ్య నిచ్చనవేసి చూపింది మాట్లాడకండా! ఎక్కాము. ఆ నిచ్చెన ఎక్కగలదా ఆ బొట్టతో జయరావు!

కూచోమని సైంజ్ఞ చేసింది. ఆనందం, కారణంలేని ఆనందం పట్టలేక నవ్వింది. తల నా ఐజం మీద ఆనించి మెడమీద ఒక్క ముద్దు చెయ్యి వేసింది. ఆకాశాన్నించి పూలు వర్షించాయి. కాని నరాల్లో కోలాహలం.

•

ఆమె పెదవులమీద ముద్దు పెట్టుకున్నాను. కొంచెంగా పెదవుల్ని కదిలించింది. నా పెదవుల కింద నా జిన్యకి అది మొదటి ముద్దు. ఆమెకి

అంతే నమకుంటా. ఆ ముద్దు తరవాత యెన్నేళ్ళాప్తేనేం? ఇంక పంచి ధం విడుతుందా! అట్లా కూచున్నాము చాలాపేపు. అంతకన్న ఏమో చెయ్యాలని నాకు తోచలేదు: ఆ కొత్త యవ్వనంలో.

మళ్ళా నాలుగేళ్ళకి అరుణని జయరావు ఇంటోచూసి నవ్వాడు.... యెదిగి పుష్పించిన ఆమె అందాన్ని చూసి వెర్రి పడి, ఆ రాత్రి పరిచయపు కన్టిన్యుయేషన్ని క్లైయిమ్ చేశాను. ఒక్క చూపులో ఒక్క తల పూవులో నన్ను సులభంగా దూరాన పుంచింది. కోపంతో మర్నాడే వెళ్ళిపోయాను.

ఇక వెర్రి పుట్టింది నాకు. ఏనో సంపర్కసడలేదు గాని, అరుణ నాకు దక్కకుండా పుండడానికి పీల్లేదు. ఆ రాత్రి ఆ ముద్దుని కొంచెం పెదిమల్ని—ఎందుకు కదల్చాలి?

తిరిగి, తిరిగి ప్రయత్నించాను. లాభం లేదు – చివరికి ఆవాడు ఆ వొంటిరి యింటో ఒక అపురూప సంఘటనవల్ల ఆసాధారణ అదృష్టం వల్ల నా కోర్కెని సాధించుకున్నాను.

నిద్ర పట్టింది గావును నాకు.

"పిచ్చిబాబూ, పిచ్చిబాబూ."

అరుణ విజింగా యెదురుగా నుంచుంది. ఈనాటి నలిగిపోయిన పిచ్చి అరుణ.

"మాట, లేవి రా."

లేచాను. అందరూ నిద్రపోతున్నారు జయరావు తప్ప. జయరావు వీమీ ఆనదు నా మీద చాలా నమ్మకం.

ధీరుల్ని, అజానుబాహుల్ని, సురూపుల్ని, అర్జునుల్ని మన్మథుల్ని, కిరాతార్జునుల్ని ప్రేమిస్తారు — ఆడవాళ్ళు అంటారా కవులూ, మనుషులా? పూర్వమేమోగాని ఈనాడు అట్లాలేదు లోకం. ముఖ్యంగా ధనాన్ని, అధికారాన్ని ప్రేమిస్తున్నారు స్త్రీలు ఈ దేశంలో. తరువాత ఏమీ ఆకర్షణ లేక, నిస్సహాయులు లాగు కనపడే ఆర్భకుల్ని కురూపుల్ని ప్రేమిస్తున్నారు.

సమ్మోదు జయరావు నన్ను. ఆదిగాక రాత్రి దొంగల్ని పట్టడం సులభం కాని, పగటి దొంగలు పట్టబడరు. దొంగిలిస్తున్నారో, ఆరువు తీసుకుంటున్నారో నిర్ణయించలేరు స్వంతదార్లు.

మెట్లకి ఆర్డరుగా పర్వతంలాగు ఆచారి పడుకువి వున్నాడు. నల్లగా నెల్లూరి పంగనామాల పందికొక్కు జ్ఞాపకం వొచ్చింది నాకు—కొంచెం తెనాలిది కూడా. మెట్లమీదే.

"వా దెవడు?"

"వాడా—పెధవ! ఈ మొగవాళ్ళు—ఛూ!!! నిన్ను కాదే పిచ్చి ముండా!"

"ఏమిటా జపం?"

పెద్దగా నవ్వింది. నవరాత్రుల జేగంటలు మోగాయి నా చెవుల్లో.

"నన్ను చూస్తేనే ఆ జపం?"

"ఆ మంత్రం యేమిటో తెలుసా?"

"ఏదో భగ —"

"అదే ఆ సంవర్ధమే! భగవతీ భిక్షందేహి!"

"ఆ భగవతి—నే మట! భిక్ష యేమిటో ఆలోచించుకో!"

"బాబా!"

"వాడే! ఓసారి నన్నూ, ఆ కుమారస్వామినీ, వొంటరిగా చూశాడు బావి దగ్గర, ఆనుకుని నుంచోడం. మెల్లిగా చిన్న చిన్న ప్రారంభించాడు. జయరావుతో చెప్తానని. మొహాన నవ్వాను. చెప్పాడు. ఆయన చెప్పిన వాడ్ని ఇంటోంచి వెళ్ళగొట్టడానికి సిద్ధమైనారు. ఆనాటి నుంచి యేం బాతకాక యీ జపం ప్రారంభించాడు. ఆ యింట్లోట, నేను కలకాలం కాపరం చెయ్యాలిట!"

బాదం చెట్టు కింద అరుగు దగ్గరికి వెళ్ళాము. ఆకాశం కొంచెం యెర్రబడ్డది, కోయిల అరుస్తోంది.

"చూడు, న్యాయమిలేదు. విను. నన్ను పిగ్గుకేని దాన్ని ఆనుకోను, పీం? ఎందుకంటే మామూలు ప్రణయాలికి, వ్యవధిలేదు. చూడు రాత్రంతా నేను కావాలని గోలపడ్డావు కాదూ?"

వొప్పుకున్నాను.

"ఎందుకు?"

"అంటే!"

"మొన్న రాత్రి లేంది—"

"అదే ఆశ్చర్యం—కాని యింతి కావాలనిపించావు? ఈ గోలలే రాకపోతే పిచ్చెక్కి- విన్నేం చేసేవాణ్ణో!"

"ఎందు కనుకున్నావు? నేను కోరుకొన్నాను, నువ్వు వస్తా కాంక్షించాలని. ఎందుకా? కొంపెతవం? మొగవాడు యెందుకు అంత సుఖంగా నిర్లక్ష్యం చెయ్యాలి? అని ఉడుకుమోతుతవం."

ఆశ్చర్యంతో చూశాను.

అబద్ధాల యింద్రజాలంలో శృంగార మాయలో తేలిపోయే అరుణ యిట్లా మాట్లాడుతోంది.

"అట్లా చూడకు. మాయా, అబద్ధం అన్నీ తెగిపోయినాయి యీ జీవితానికి. వాస్తవం, సత్యం, యెంత వేపు గ్రహించడం?—బుద్ధుడు అన్నాళ్ళు తంటాలుపడి చివరికి జ్ఞానం కలగడం రెండు నిమిషాలు రమణ మహర్షికి ఎంతకాలం పట్టింది విరక్తి కలగడానికి."

ఇవన్నీ యెప్పుడు చదివింది?

"నీకు కూడా వైరాగ్యాన్ని కలిగిస్తున్నానా? పిల్లేడు. తెల్లారిందాకా నువ్వు నా మాయలోనే బతకాలి."

ఒక్క ఫూతో, మంత్రం వెయ్యకుండానే దానికిమల్లే జుట్టుని ముడి నించి వొదిలించి నా కళ్ళమీద కప్పింది విశ్వనాథ ఆయిల్ పరిమళాలు వెదజల్లుతో.

"కావాలా నేను యింకా?"

నా నోటిమీద వెదవుల్ని ఆనించింది. ఇంకా రాత్రి కాంబూలంతో తియ్యనైన వెదవుల్ని అట్లానే నా నోట్లోకి మాట్లాడుతోంది.

"మొగవాళ్ళు మమ్మల్నేదో ఆకర్షిస్తున్నామనీ, బంధిస్తున్నామనీ కులుకుతారు. మమ్మల్ని! పెద్దివాళ్ళు! పాపం నన్ను కోరావు—అవునా? నువ్వా కోరింది?" నవ్వింది. నోట్లోంచి నా తల లోపలంతా నవ్వులు. చెవులంతా గంటలు-చెర్చి అల్లరి గంటలు! నాలుగువేపులా పరుగెత్తి మారుమోగాయి.

నా తల నట్లానే బలువుగా ఆయనమీదికి వొంచి తన బలువులో నా మీద పడుకుంది.

ఇంక వొళ్ళెరగను.

నా నరాలన్నీ గుమిగూడి ఆమెని పెనవేసుకున్నాయి.

"నేను పిరికి పెధవని. ఇందాక భయపడ్డాను. ఏమైనా కానీ, నువ్వు నాతోనే వుండు—పెళ్ళకు. నా దగ్గిర్నించి పెళ్ళకు."

అప్పుడు మాట్లాడలేదు. నవ్వుతో —

"పిచ్చివుంటా?" అని నా కళ్ళని ముద్దు పెట్టుకుంది.

తల తిరిగింది. భూమి, ఆకాశమూ, చెట్లూ, ఇల్లూ ఒక్క-గొవ్వకాంతితో ఆ కాంతిలో ఏకమైపోయినాయి. అట్లా ఆమె మొహం నా మొహంమీద ఆనుకుని ఆమె చేతులు నన్ను దగ్గిరికి లాక్కుంటూ యింత విడిపడడం లేకుండా యిద్దరమూ రాళ్ళమైపోతే -

* * *

బాగా యెర్రబిడ్డది లోకం. పడమటివేపున కొండల వంటి మబ్బులు

అగ్నుల్ని కక్కుతున్నాయి ప్రపంచంమీద. చావు ఆకుమీది నీటిబొట్టు పెద్ద రెంపలాగు మెరుస్తోంది.

"తరుణారుణపే రంజిత ధరణీ–" అని పాడాను, అరుణకి చూపుతో.

"ఁ అరుణ, తరుణ కాదు" అని పెదవి విరిచింది.

అరుణ జుట్టు చల్లగావుంది. గోరింకలు రెండు చెత్తని కెలుకు తున్నాయి నిర్దాక్షిణ్యంగా.

గాలి ఆమెని చాకి, నా వొళ్ళోకి వొచ్చి నా చంపల్ని ఆదిమింది. పక్కన దానిమ్మ చెట్టుమీది యెర్రని పువ్వుల్ని చూసి వాటితో ఆడుకోడానికని ఎగిరింది. బాగా ఎర్రపడ్డది లోకం.

"బాధ పరిహార మయిందా?"

సిగ్గుతో ఆమె కొడలలో మొహాన్ని దాచుకున్నాను.

"ఇంక కలవు."

"ఎక్కడికి."

"తెలీదా?"

"వొద్దు, నాతో –"

"సీతోనా పిచ్చిముండా?"

"వుండాలి."

"చూడు వుంటే నీకు పెళ్ళిత్తిస్తాను. నీకు నిమిషం విశ్రాంతి విన్యాసమే. ఆరిత మంచివాడివా? స్థైర్యం యెరుగని వాడివా? నువ్వుకూడా.....

చూసు మొగాళ్ళే - మొగాళ్ళే ఏమిట్లే, అందరూనూ-నాకు, నాకు అంటూ దాచుకుంటారేం? కడుపుకుని పీక్కుని చిల్చుకుంటారేం? ఏదో తినేదీ అయి పోయేదీ అయితే అనుకోవచ్చు. తమ ఇంట్లో పెట్టడీనం పొరుగింటి గోడ మీద పడుతూందనీ, కిటికీలు మూసుకుంటారు, తమకి గాలిరాక చచ్చినా సరే. వాళ్ళకి కాంతి-తమ కాంతి స్వంతం అక్కర్లేక మిగిలింది-ఆది మాత్రం ఇంకోళ్ళకెందుకు పోవాలి? కొందరు దీనం ఆర్చేసుకునేవాళ్ళు కూడా వున్నారు మహానుభావులు. కసితో నేలకేసి బద్దలుకొట్టేవారు. ఏ పాపులోకం మళ్ళీ అందమంటే మొగాళ్ళకి ఎంత కక్కుర్తి! కంటబడితే చాలు" అంది.

"అందమైన స్త్రీలని హక్కుదార్లు దాచుకోవడం వల్ల ఒచ్చిన ఫలితం" అన్నాను, దాచుకోడానికి స్త్రీ లేని నేను నా బతుకంతా ఆవ్వి ల్లింగ్ పబ్లిక్ వారిటీ unwilling public charity మీద గడుస్తోం దనే కృతజ్ఞత కూడా లేకుండా.

"ఏ ప్రేమికుడి కళ్ళలోనో ఆరాధనని చూసి, అప్పుడు జ్ఞాపకం తెచ్చుకుంటారు. భార్య అందమైనదని. ఆక్కట్నించి అనుమానాలు మొదలు. ఈ అందానికి అధికార్లు కావడం ఎంత పీదం-ఎంత బాధ. యెంత యీర్ష్య, కాని ఆ బాధంతా పడతామంటారు. ఒక్కరవ్వ అమాయ వించరు. కాని ఓదలరు.

"ఈ మొగాళ్ళు అందం తమకి దక్కకండా కళ్ళబడిందా 'కుయ్యి, కుయ్యి'మని పెంటపడతారు. సోడాలు, బీరెలు, ఫలహారాలు, చెయిస్లు,

చోకలెట్లు, పర్సులు-వస్తాయి. ఆమె దోవ పొడుగునా. చస్తున్న మునలి దానికి-చంటివిడ్డ పాలకోసం దేవుళ్ళాడే తల్లికి. కాని చాలదు, ఏ పెదవ అందదు."

నా మొహంవంక చూసి నా ఆలోచనలని అర్థం చేసుకుంది. అంత దివ్యదృష్టి ఒచ్చింది ఆమెకి. ఆ పుదయాన, సూర్యోదయం ముందు.

"అవును, ఎందుకా? భరించలేను. మొగవాడు, ధీరుడు. బలవాలి. అట్లా నా కోసం బాధపడుతో ప్రాధేయపడితే భరించలేను. పరమ అసహ్యం నాకు వాళ్ళనిచూస్తే. కాని, వాళ్ళనింది ఏదో గొప్పగా, యీ పాడుశరీరాన్ని దాచుకుంటే నా మీద మరింత అసహ్యం."

మళ్ళీ చూసింది నా వంక లోతుగా.

"అవును: పాడు శరీరం కాక - అదంతా నీ కళ్ళు. నీ మొహం కల్పించుకున్న యింద్రజాలం. నీ రక్తంలోని ఉడుకు-నిజం చెప్పు. ఇంత కటంతా వాంఛనీయంగా, అద్భుతంగా కవపడుతున్నానా నీ కిప్పుడు?"

"ఆ"

"ఆ" అని వెక్కిరించింది.

"ఇంతకనే ఐతే ఇంత సేపు నిదానంగా మాట్లాడవిచ్చే వాడివనన్నూ. మాయలూ, మర్మాలూ మానెయ్యి. ఈ పుదయం యీ ఒక్క పుదయం హృదయాలు విప్పి నిజం మాట్లాడుకుందాం"

"తరువాత మరి నాకో."

"తరువాత మాయో, వాస్తవమో, నిద్రో, కలో- ఎవరికి తెలుసు?"

"వెళ్ళిపోతావా? నన్ను వమ్మవా?" నా కళ్ళందిడి పీకు.

"నా కోసం దుఃఖించకోయ్! నేను బాగానే వుంటాను. కాని నువ్వూ? నే నింక కనపడనే! నీకు కనపడనిరేమో! నువ్వూ! పిచ్చిముండా, యింత పిచ్చిముండవి ఎట్లా బతుకుతావు. నేను లేక! నిన్ను చూస్తే నా కెంత జాలి! చూడు నిన్ను ఎట్లా పంకుష్టి పెడదామా అనిపిస్తుంది."

నా అహంభావం గాయపడ్డది. ట్యూషనుకి వొచ్చే లిల్లీ హృదయాన్ని ఆకర్షించగలిగాననే అహంభావం.

"జాలి చేతనా?"

"ఇదుగో—ఆ తర్కాలన్నీ మరిచిపో. మాటలు, మాటలు, జాలీ, ప్రేమా, మోహం, వాంఛా! మాటలు—సత్తమాటలు. ఎవరికి తెలుసు భేదాలు అసలు వున్నాయా? వీటో హృదయంలో ఆరాటం తెలియచేసే విధం తెలీక మాటలు. పనిలేని మాటలు. మాటలురాని మృగాలు ఒకదాన్నొకటి చక్కగా అర్థంచేసుకుంటా యనుకుంటాను..."

"మరి యింక పెడతాను మొహం చూడనీ: మళ్ళీ యెప్పుడు?—"

"నేను వొస్తాను మీ వూరు"

"వొస్తే యేం లాభం?"

"ఏమి?"

"అంతా నిశ్చయమైపోయింది. నిశ్చయం చేశారు...అందుకనే ఆఖరుసారి జన్మానికి చివరిసారి నీ దగ్గిరకి వొచ్చాను. నీ మీది కృతజ్ఞతను చూపుకోడానికీ, నీ ప్రేమఋణం తీర్చుకోడానికి. సువ్వే—నిజంగా పిచ్చి ముండవి. లోకానికి తగవు, యీ పాడులోకానికి, నీ మీది ఎంతో జాలి, ఎంత యిష్టం—ఎట్లా చూపను? నీ కట్లా అనిపిస్తుందా? ఎట్లా చూపడం? మన ప్రేమ! ఎంతైనా యీ చేతులూ, నెదిసుబా, కళ్ళూ, పీటివి మించి నా మనసులో—ఆత్మలో కొట్టుకునే అసలు నీ మీది యిష్టాన్ని చూపలేను కద! యిట్లా తప్ప..."

"ఆది సరే, సువ్వేమొతావు?"

"తెలీదు. కాని భవిష్యత్తు నిశ్చయించేశారు."

"ఎవరు?".

"నా అధికార దేవతలు, నా అదృష్ట దేవతలు. నాకేముంది యీ శరీరంగాక? ధనమూ, గానమూ, దేనితో యీ లోకాన్ని నాదిగా ఆకర్షించుకోగలను? నా సౌందర్యం ఒకటే నాకు దేవతలిచ్చిన వరం. ఆ వరాన్ని ఉపయోగించి పప్పుడల్లా లోకం నన్ను కరిచింది. కాని, యీ అంధకారంలో ఆకాశం కొంచెంగా తెరుచుకుంది. కొత్తవిధం ఆనందానికి కొత్త ద్వారం కొంచెంగా తెరిదారు. ప్రయత్నిస్తాను. ఈ శరీరాన్ని యీ మొద్దునీ, ద్వారాన్ని అతిక్రమించి ఎగరడానికి చూస్తాను, నేనేం చెప్పలేను."

ఆకాశం వంక చూస్తోంది. కళ్ళు నీళ్ళతో నిండాయి.

ఏం చెయ్యను సహాయం?

"వాళ్ళిద్దరూ?"

పోసి అదన్నా ఆమెని కదులుస్తుందేమో!

"వాళ్ళిద్దరూ—చూడు ఆ మబ్బు వెనకనించి చిమ్మే ఆ కిరణాలు—వాటిల్లో రెండు కిరణాలు వాళ్ళ ప్రేమే" అగింది.

నాతో మాట్లాడంలేదు. తన ఆత్మకి తను బోధించుకుంటోంది.

"ప్రేమా—ప్రేమ విచిత్రం. నాకేనో అందరికీనో! చూడు ఆ కిరణాలన్నీ ఒక్కటీ వృధాపోక, నా కళ్ళలోకి రావాలనిస్తుంది. ప్రతి మానవుడూ, ప్రతి అందమూ, అన్నీ నా కోసమే—నా ఆనందానికే—నా లోవలికే అన్నీ, అన్నీ యీ ప్రపంచమంతా—"

"అంతాకూడా నాది! నా స్వంతం, నా హక్కు అనిపిస్తుంది. కాని యీ దేహం ఆడ్డం నుంచుంటుంది. అత్తగారిమల్లే "నా ద్వారా నా వుత్త రువు సీద-" అంటుంది. దేహ మంటే కోర్కెల పుట్ట. చాతగాక, ప్వేచ్ఛలేక, అన్నీ ఆక్కడ అర్పిస్తాము. దాన్ని కామం, ఘోరత్వం, లోలత్వం, చంచలత్వం అంటుంది లోకం. నాకింకా ఆకర్షించగల దేహ మున్నా వుంది కాని"

"కాని—"

చప్పున నా వంక చూసింది. వొంటరిగా దొంగతనం చేసేవాడ్ని ఎవరో పలకరించినట్టు...

"ఏం లేదు." అని లేచి నించుని ఆలోచించింది. చప్పున— "నీకో ఒక రహస్యం చెప్తా. నేనింతవరకు ఎవర్నీ ప్రేమించలేదు. ఇప్పుడు తలుపుకు చూసుకుంటే నా హృదయంలో గొప్ప ప్రేమ వుంది. ప్రేమించా లనే ఆశ అపారంగా వుంది. అందువల్లనే యివన్నీ. కాని నా ఆవర్భమే అరి వున్నతం. నా పురుషుడు ఒక్కడే నా కలల్లో బతుకున్నాడు, విరం తరం నాకేసి చేతులు జాస్తే. ఈ మనుషుల్ని చూస్తే, వాళ్ళ లోపాలు, దేహ లోపాలూ, గుణలోపాలూ, అన్నీ కనపడతాయి. ఒక్కటి చూడు! అబ్బా! ఎంత వికృతం. ఎంత నీచం. ఆ నిమిషాన మొగాడి స్వరూపం. రోడ్డుమీద కుక్కల్ని చూడలేదూ, అదే జ్ఞాపకమొచ్చి నవ్వు ఆపుకోలేను. తననెంతో మోహించి చేతులో చిక్కానమకుని కులుకుతున్న మొగాడు ఆశ్చర్యపడతాడు నా నవ్వు చూసి. వాకు మనుషుల్లోనే ఒకరికీ ఒకరికీ భేదం వశించింది. అందరూ అంతే. ఏంచేస్తాం పాపం! అంతకన్న చాత కాదు. మనుష్యత్వాన్ని అతిక్రమించాలని ప్రయత్నిస్తారు కొందరు నీ దోటి వాళ్ళు. కాని, పాపం చేత కాదు. శరీరం ఒక్కటే ప్రేమ సాధనం. వీ నీదుడై తేం? భర్త ఐతేనేం, బ్రాహ్మడై తేనేం ఆ మహమ్మ దీదుడై తేనేం? ఏదో కాలక్షేపానికి! ఎవరికో ఒకరికి తృష్ణ తీర్చడం. కాని యీ మొగాళ్ళు-చూశావుగా రాత్రి? ఆదీ రకం!

"రాహూ, ఎవరినన్నా కొంచెమన్నా ప్రేమించావా అంటే— నిన్నే. అందుకనే నీ పాదాల వద్దే విశ్రమిస్తున్నాను."

"రాహు" అని నన్ను గట్టిగా, అతి దారిగా, తన ప్రాణమంతటి తోనూ కావలించుకుంది.

ఆమె లేవడంతోటే ముంచుకుపోయినట్టు పక్క మేడ మీద నించి గ్రామఫోను వినపడ్డది—

"సునో ముసాఫిర్ బాజతు ధంకా!

కిం మతలబ్ మే సోతా హై"

ఆకాశవాణిని విన్నట్టు నుంచుని ఒక్క నిమిషం విన్నది.

"సునో-బాజతు ధంకా!—ఇంక టైమే లేదు" అని పరిగెత్తి మేడ మీదికి వెళ్ళింది. వెనకనే నేనూ వెళ్ళాను.

"రైలు టయిమయింది. లేవండి" నవ్వుతో గంతులేస్తో అరిచింది.

అందరూ కళ్ళు నులుముకుని ఆశ్చర్యంతో చూస్తున్నారు.

"ఇంకా ఆరుకాలేదు, అప్పుడే సీమి టయిము? పడుకో!" అని కళ్ళు మూసుకున్నాడు జయరావు. "మన రైలు వదకొండింటికి" అని మూలిగింది ముసలమ్మ.

"భగవతీ" అన్నాడు బిగ్గిరగా పంగనామాలు— తావళం కోసం వెతుకుతో.

"సునో ముసాఫిర్ బాజతు ధంకా. అందరిదీ ఒకటే రైలు కాదు. కొందరి రైలు మూడింటికి, కొందరిది ఆరింటికి, కొందరిది పదింటికి. నా రైలు-ఆరింటికే వొచ్చింది. గుడ్‌బై ఆల్ అని గంతులేస్తో గదిలోకి వెళ్ళి పడుకుంది.

ఏ తొమ్మిదింటికో లేచారు. మొహాలు, దొడ్లు, సామాన్లు, బిళ్ళ, ఇడ్డెనులు, కాఫీలు, రాత్రి కోపాలన్నీ పోయినాయి. వీస్కు, సాయేబూ, జయరావూ అందరమూ ఒకటే బిల్ల దగ్గిర.

అరుణ మాత్రం ఎంత వేపటికి రాదు.

అంతటా వెతికాము. ఎక్కడాలేదు. ఎంత వెతికినా లేదు. ఏ సామానూ పోలేదు.

ఒక్కరూ కదలదు. వారంరోజులు వెయిట్ చేశాం. నా దుఃఖంతో నవిస్తో, నేను బడికి వెళ్ళి పని చేస్తో, వాళ్ళందరికీ సప్లయిలు.

అంతే. ఈ నాటికీ కనపళ్ళేదు.

ఏమయిందా? ఆదే సమస్య. చచ్చిపోయిందా? ఎవరమూ నమ్మ లేము. చచ్చిపోవడం ఆనందంతో పూగే జీవితాన్ని ఎందుకులే అని తృణ ప్రాయంగా త్యజించి జీవిత జలధి లోతు ఎంత వుందో అని దూక గల గడం మహా సాహసం. ఈ మామూలు ఆత్తగారి మీద కోప మొచ్చి, బావిలో దూకడాలు కాదు. కాని ఆత్మహత్య ఎప్పుడూ అపజయ చిహ్నమే! ఎంత జారుడుగా వున్నా, పర్సాలు చుట్టుకున్నా. వొద్దు నించే కొవగల వారు అంతకన్న ధీరులు. వొప్పుకోము. అరుణ జీవితానికీ, భర్తలకీ భయపడ్డదని, ఏం జరిగిందో, భర్తని విడాకరించి ఆ గదిలోకి వెళ్ళి తలుపు వేసుకున్న వినిషానికీ, మళ్ళీ వొచ్చి ఆద్యుతంగా నన్ను లేపి తోటలోకి తీసుకు వెళ్ళిన వినిషానికీ, మధ్య, ఆమె ఆత్మలో-ఎవరికి తెలుసు?

ప్రతి సంవత్సరమూ నేను, దీప్తి, నాగన్, ఇంకా వలుగురూ ఆ రోజు సాయంత్రమే కలుసుకుని, షాం పెయినులో అరుణ రసికత్వాన్ని తలుచుకుంటూ, రాత్రి గడుపుతాము. ఎంత పని వున్నా సరే, ఎంత దూరాన వున్నా సరే.

కాని ఆరుణ చచ్చిపోలేదు, నాకు తెలుసు, మబ్బుల్లో చిన్న విద్దల లేత పడమల మీద, కరిగిన ప్రియురాలి పెదవి మీద, రోజా పువ్వు రేకుల్లో, పద్మాల నడుమ, రాగిన మా కళ్ళ కొలుకుల్లో, ఎరుపు తీరల్లో నశించలేదు.

జీవితంలో యీ దేహానికి నా శృంగార భావాలకి యెట్లా స్వర్గ ద్వారాలు తెరిచిందో, అట్లానే నా ఆత్మకీ, నా ఆధ్యాత్మిక సందేహాలకీ ఎప్పుడో, ఏ ఆశ్రమం నించో, స్వర్గద్వారాలు తెరుస్తుందని నా నమ్మకం.

—: సమాప్తం :—